



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 5 ఫిబ్రవరి 2026 16 పేజీలు


## టికెట్ల కేటాయింపులో ఎలాంటి పైరవీలు లేవు

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులతో అత్యవసర సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ టికెట్ల కేటాయింపులో ఎలాంటి పైరవీలు, డబ్బుల ప్రమేయం లేదని జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యులు అంజన్‌కుమార్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసినవారికే, ప్రజల మనోభావాలకు అనుగుణంగా టికెట్లు ఇచ్చామని తెలిపారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ గెలుపు రాష్ట్రానికి, (మిగతా 2లో)




## కేటీఆర్ అరాచకాలను బయటపెడతా..

- నా జోలికొస్తే నీ బతుకు రోడ్డుకీడుస్తా!

- సిరిసిల్లలో కేంద్ర మంత్రి బండి సంజయ్ నిప్పులు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధ వారం సిరిసిల్లలోని అంబేద్కర్ చౌక్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. పదేళ్ల అధికారం లో తనపై వేల కేసులు పెట్టించిన కేటీఆర్ ఇప్పుడు నోటీసులతో భయపెట్టాలని చూస్తున్నాడంటూ ఆరోపించారు. తన జోలికొస్తే కేటీఆర్ అరాచకాలన్నీ బయటపెట్టి, బతుకును రోడ్డుకీడుస్తా అంటూ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధి కోసం వరదల్లా నిధులి స్తుంటే, కేటీఆర్ ఆ నిధులను పక్కదారి పట్టించా రని బండి సంజయ్ ఆరోపించారు. అందుకే స్వల్ప వర్షాలకే సిరిసిల్ల పట్టణం జలమయమవుతోందని, చివరకు కొత్తగా కట్టిన కలెక్టరేట్ కూడా మునిగి పోయి, కలెక్టర్ ట్రాక్టర్‌పై రావాల్సిన దుస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. సిరిసిల్ల ప్రజలు గత ఎన్నికల్లో కేటీఆర్ కంటే తనకే ఎక్కువ మెజారిటీ ఇచ్చారని, ఆ భయంతోనే కేటీఆర్ ఇప్పుడు సిరిసి ల్లలో తిష్టవేసి ఓటుకు 5 వేల నుండి 10 వేలు పంచేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై (మిగతా 2లో)



## తగ్గేదేలే..

- నా ఆరాటం పోరాటం జగిత్యాల అభివృద్ధి కోసమే.

- ఎవరు ఎన్ని విమర్శలు చేసినా వెనుకడుగు వెయ్యను.

- గెలిపించిన ప్రజలకు అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంట.

- ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్.



**సూర్య జగిత్యాల**

ప్రభుత్వం తో కలిసి పనిచేస్తూ జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని, ఎవరు ఎన్ని విమర్శలు చేసినా తాను వెనుకడుగు వేయనని, తగ్గేదే లేదని తెగేసి చెప్పారు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. బుధవారం జగిత్యాల మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో (మిగతా 2లో)

## త్వరలో పెద్దపల్లిలో "ఐటీ పార్క్"

- పారదర్శక పాలనే మా లక్ష్యం..

మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాలి..

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లా యువతకు స్థానికంగానే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో పెద్దపల్లిలో అతి త్వరలోనే ఐటీ పార్కును ప్రారంభించబోతున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో కలిసి ఆయన మాట్లాడారు. పారిశ్రామికంగా ఎంతో గుర్తింపు పొందిన పెద్దపల్లి జిల్లా కేంద్రం ఇప్పుడు ఐటీ హబ్‌గా రూపాంతరం చెందబోతోందనీ అన్నారు. హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండానే, పెద్దపల్లి ప్రాంత యువతకు ఇక్కడే ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఐటి హబ్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఐటీ పార్క్ ఏర్పాటు ద్వారా జిల్లా యువత గ్లోబల్ కంపెనీల్లో పనిచేసే అవకాశం పొందుతారు. ఇది కేవలం (మిగతా 2లో)



## ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

- పటిష్ట బందోబస్తును సమీక్షించిన కలెక్టర్, సీపీ



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేడు చొప్పదండి నియోజకవర్గంలోని గుమ్లాపూర్ శివారులో పర్యటించనున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో బుధవారం నాడు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పోలీస్ కమిషనర్ (సీపీ) క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. గుమ్లాపూర్ వద్ద ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం, హెలిపాడ్, పార్కింగ్ స్థలాలను అధికారులు క్షుణ్ణంగా (మిగతా 2లో)

# కేటీఆర్ అరాచకాలను బయటపెడతా..



**(మొదటి పేజీ తరువాయి)**

కూడా బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని మండ పడ్డారు. అన్ని ఆధారాలున్నా స్పీకర్ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కేసు కొట్టివేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని, రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి చరిత్రహీ నులుగా మిగలవద్దని స్పీకర్‌ను కోరారు. గతంలో సిరిసిల్ల మున్సిపాలిటీలో కలిపిన 7 గ్రామాలను తిరిగి పంచాయతీలుగా చేస్తామన్న హామీని కాంగ్రెస్ విస్మరించిందని గుర్తుచేశారు. గ్రామాలను మున్సిపాలిటీలో కలపడం వల్ల ఆ ప్రజలు ఉపాధి హామీ పనిని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.?సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమను అభివృద్ధి చేయాల్సింది పోయి, కేవలం కమిషన్ల కోసం నూలు డిపోను వేములవాడలో ఏర్పాటు చేశారని ఆరోపించారు. నేత కార్మికులకు ఉపాధి కల్పించడంలో అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ రెండు పార్టీలూ విఫలమయ్యాయన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే, కేంద్ర నిధులతో సిరిసిల్లను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి, పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ తోపాటు 39 వార్డుల బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# తగ్గేదేలే....

**(మొదటి పేజీ తరువాయి)**

ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల వ్యవహార తీరుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తాను ఇప్పటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని తనను నమ్ముకున్న ప్రజలను కార్యకర్తలను ఎన్నటికీ విడిచి తన స్వలాభం కోసం పనిచేయనని అన్నారు.నియోజకవర్గం లో గత ప్రభుత్వం లో 2023 కన్నా ముందు మొదలు పెట్టి తర్వాత పూర్తి చేసిన పనులకు పెండింగ్ బకాయిలు ప్రజా ప్రతినిధులు , కాంట్రాక్టర్ లకు చెల్లించేలా తాను పూర్తి సహాయ సహకారాలు అందించాను అన్నారు.జగిత్యాల పట్టణంలో ఎక్కడ చూసినా అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి అన్నారు.కోటి రూపాయలతో ఎల్ ఎల్ గార్డెన్ దగ్గర చేపట్టిన పనులకు సీనియర్ నాయకులు అడ్డం పడి కోర్టు కేసు వేశారనీ ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చొరవతో 62.5 కోట్ల యు ఐ డి ఎఫ్ నేషనల్ హౌసింగ్ బ్యాంక్ నిధులు జగిత్యాల పట్టణానికి తీసుకురావడం జరిగిందనీ తెలిపారు. హరిని ఎంటర్ప్రైజెస్ 7 కోట్ల 3 లక్షలు సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు టెండర్ వేశారనీ వారు జీవన్ రెడ్డి అనుచరులు అని అందరికీ తెలుసన్నారు. పట్టణ అభివృద్ధి తనకు ముఖ్యమని కాంట్రాక్టర్ ల గురించి ఆలోచన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ లో కలిసి పనిచేస్తూ గత ప్రభుత్వాన్ని ఎన్నడు విమర్శించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేసి 235 కోట్ల ఆసుపత్రి జగిత్యాల కు మంజూరు చేయటం జరిగిందనీ, పక్క జిల్లాలకు నూతన ఆసుపత్రి వచ్చిందా అని ప్రశ్నించారు. జగిత్యాల ఎమ్మెల్యేగా తనను గెలిపించిన ప్రజలకు అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటాన న్నారు. తాను ఎన్నడూ ఇటువంటి రాజకీయాలు చూడ లేదని, చేయలేదని, ప్రజల ప్రేమ, అభిమానంతో తో తన గెలుపు సాధ్యం అయిందన్నారు. 200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయిందనీ, నీటి పారుదల శాఖ మంత్రి వద్ద స్థలం విషయం లో పెండింగ్ లో ఉందనీ త్వరలోనే దాన్ని కార్యరూపం దాలుస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ముఖ్యమంత్రి 5 కోట్ల ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరు చేయటం జరిగిందనీ, ప్రభుత్వంలో కలిసి పని చేయని నియోజకవర్గాలకు మంజూరు కాలేనీ, జగిత్యాల అభివృద్ధి తన లక్ష్యం అన్నారు.యావర్ రోడ్డు విస్తరణ విషయంలో పెట్రోల్ బంక్ విషయంలో తనపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారనీ, యావర్ రోడ్డు ధర్మపురి రోడ్డులో రెసిడెన్షియల్ జోన్ లకు కమర్షియల్ నిర్మాణాలు అనుమతులు ఎవరి హయాంలో ఇచ్చారో ప్రజలకు తెలుసన్నారు. 2021 లో యావర్ రోడ్డును 100 ఫీట్ ల రోడ్డు గా చేసి జోన్ల మార్పు చేయటం జరిగిందనీ, ప్రజా ప్రతినిధులు భవిష్యత్ తరాల కోసం ఆలోచన చేయాలన్నారు. యావర్ రోడ్డు లో ప్రభుత్వ స్థలాలు 100 ఫీట్లు వెడల్పు చేయటం జరిగిందనీ, యావర్ రోడ్డు వెడల్పు కు కట్టుబడి ఉన్నానని, యావర్ రోడ్డు విస్తరణకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారనీ ఎమ్మెల్యే తెలిపారు. తను బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అని, ప్రభుత్వం తో కలిసి పని చేస్తున్నా అన్నారు. ముఖ్యమంత్రి ని నిధుల కోసం కలిస్తే బి ఆర్ ఎస్ పార్టీ వాళ్ళు తన వివరణ అడగకుండా నానా హైరానా చేసి ఇల్లు, హాస్పిటల్ పై దాడి చేశారని,అనర్హత కు స్పీకర్ దగ్గర పిటిషన్ వేశారన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ కి నిన్న మొన్నటి వరకు తాను నెలకు 5వేల పార్టీ ఫండ్ ఇచ్చాననీ అన్నారు ఎమ్మెల్యే. తనను ఎన్ని విమర్శించినా రాష్ట్ర బి ఆర్ ఎస్ అధిష్టానాన్ని ఏనాడు విమర్శించ లేదన్నారు. తాను ప్రభుత్వం తో కలిసి పనిచేస్తానని, మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వం తో కలిసి పని చేసే అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు సతీష్, గిరి నాగభూషణం, డా.చంద్రశేఖర్ గౌడ్, దామోదర్ రావు, చెట్పల్లి సుధాకర్, క్యాదసు నాగయ్య, తోట మల్లికార్జున్, గోడిసెల గంగాధర్, కౌన్సిలర్ అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో పెద్దపల్లిలో "ఐటీ పార్క్"

**(మొదటి పేజీ తరువాయి)**

ఆరంభం మాత్రమే, రాబోయే రోజుల్లో మరిన్ని పరిశ్రమలను ఇక్కడికి తీసుకువస్తామని,కేవలం ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకే పరిమితం కాకుండా, ప్రైవేట్ రంగంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు.అభివృద్ధికి పట్టం కట్టండి.. కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించండి..రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి శ్రీధర్ బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని కోరారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్‌లో 11న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్ పారదర్శకంగా నడవాలంటే సమర్థులైన అభ్యర్థులను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని, అప్పుడే ప్రజలకు సరైన సేవలు అందుతాయని సూచించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే భవన నిర్మాణ గానీ, ఇతర అనుమతులు గానీ ఎటువంటి జాప్యం లేకుండా పారదర్శకంగా ఇస్తామని హామీ ఇచ్చారు. పట్టణాల అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని మంత్రి స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచినట్లు వెల్లడించారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా పేదలకు రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన గర్వంగా ప్రకటించారు.సాంకేతిక విద్యను అభ్యసించే విద్యార్థుల కోసం ఐటీఐలను 'అడ్వాన్స్ టెక్నాలజీ' కేంద్రాలుగా తీర్చిదిద్దినట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల కంటే పెద్దపల్లిని అభివృద్ధిలో ముందుంచామని.. ఇచ్చిన హామీ ప్రకారం బస్సు డిపో, బైపాస్ రోడ్డు, కొత్త పోలీస్ స్టేషన్ల ఏర్పాటు వంటి పనులను చేశామని వివరించారు. గత పదేళ్ల పాలనలో వైఫల్యం చెందిన పార్టీలను ప్రజలు మళ్ళీ ఎందుకు ఆదరిస్తారని ప్రశ్నించారు. అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతూనే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని చెప్పారు.గత ప్రభుత్వంలా కాకుండా, గ్రూప్-1, గ్రూప్-2 వంటి పోటీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పేదలను మోసం చేసిందని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేసిందని, రాబోయే మూడేళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతింటి కలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వారు కేవలం మాటలకే పరిమితమైతే, మేము చేతల్లో చేసి చూపిస్తున్నాం అని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన పునరుద్ఘాటించారు.మౌలిక సదుపాయాల కల్పనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమ విలువైన ఓటును అభివృద్ధికి మద్దతుగా వేయాలని కోరారు. రాష్ట్రంలోనే పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# టికెట్ల కేటాయింపులో ఎలాంటి పైరవీలు లేవు

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రభుత్వానికి, పార్టీకి గొప్ప గుర్తింపును తెస్తుందని అన్నారు. 66 డివిజన్లకు 340కు పైగా దరఖాస్తులు వచ్చినప్పటికీ, సమర్థులైన 66 మందికి టికెట్లు కేటాయించామని చెప్పారు.టికెట్ ఆశించిన ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో జిల్లా పరిషత్, సుడా, సింగిల్ విండో, గ్రంథాలయ సంస్థ వంటి నామినేటెడ్ పదవుల్లో తప్పకుండా అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అభ్యర్థులంతా ధైర్యంగా, పట్టుదలతో ప్రచారంలో ముందుండి విజయం సాధించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి)**

పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సీపీ అధికారులను ఆదేశించారు. బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులకు, సిబ్బందికి, సీపీ మ్యాప్ ద్వారా రూట్ మ్యాప్, విధులను వివరించారు. ఎక్కడా చిన్నపాటి లోటుపాట్లు లేకుండా భారీ పోలీస్ మోహరింపును ఏర్పాటు చేసినట్లు సీపీ స్పష్టం చేశారు. సభా ప్రాంగణం, చుట్టుపక్కల ప్రాంతాలను డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా భద్రతా చర్యలు చేపట్టారు. సభకు వచ్చే భారీ జనం, వాహనాల దృష్ట్యా ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయించారు. ట్రాఫిక్ జామ్ కాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ట్రాఫిక్ విభాగాన్ని ఆదేశించారు. సభా ప్రాంగణంలో బారికేడ్ల నిర్మాణం, ప్రజల రాకపోకల మార్గాలను పరిశీలించి, భద్రతా ప్రమాణాల మేరకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులతో పాటు రెవెన్యూ, ఫైర్, ఆర్ అండ్ బి, ఫారెస్ట్, వైద్య, ఎక్సైజ్, ఐ అండ్ పిఆర్ విభాగాల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏడేళ్లుగా అసంపూర్తిగానే...

## - వీణవంక మహిళా సమాఖ్య భవనానికి మోక్షమెప్పుడు...?

**సూర్య, వీణవంక**



మహిళా సాధికారతకు చిహ్నంగా నిలవాల్సిన భవనం, పాలకుల నిర్లక్ష్యం వల్ల ఏడేళ్లుగా వెక్కిరిస్తోంది. కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలో నిర్మిస్తున్న మండల మహిళా సమాఖ్య భవనం పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. మంజూరైన నిధులు రూ. 25 లక్షలు, ప్రారంభమైన ఏడాది 2018, కేవలం బేస్‌మెంట్, పిల్లర్ల స్థాయిలోనే పనులు ఆగిపోయాయి.స్థానిక మండల పరిషత్ కార్యాలయం పక్కనే ఈ భవన నిర్మాణాన్ని ప్రారంభించి నప్పటికీ, గుత్తేదారు మధ్యలోనే వదిలేశారు. గత ఏడేళ్లుగా ఇటు అధికారులు కానీ, అటు ప్రజాప్రతినిధులు కానీ ఈ పనులను పట్టించు కోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొంత భవనం లేకపోవడంతో సమావేశాలు నిర్వహించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తప్పనిసరి పరిస్థితుల్లో అద్దె గదుల్లో మీటింగ్‌లు ఏర్పాటు చేసుకుంటున్నామని వారు తెలిపారు. వృథాగా ఉన్న నిధులు మళ్ళీ కేటాయించి, తక్షణమే భవనాన్ని పూర్తి చేయాలని మండల మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# బహుజనుల రాజ్యాధికారమే మా లక్ష్యం

**సూర్య, హుజూరాబాద్**



బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారికి రాజ్యాధికారమే లక్ష్యంగా పెట్టుకుని ధర్మ సమాజ్ పార్టీ పని చేస్తుందని ఉమ్మడి జిల్లా ఇంచార్జి చిలువేరు శ్రీకాంత్ అన్నారు. బుధవారం హుజూరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ, టీఆర్ఎస్ అగ్రవర్ణాలకు చెందిన పార్టీ లేనని, అగ్రవర్ణాల పార్టీల పాలనలో బహుజనులు రాజకీయంగా, ఆర్థికంగా వెనుక పడ్డారని అన్నారు. విశారదన్ మహారాజ్ గత 15 సంవత్సరాలుగా చేస్తున్న పోరాటాల ఫలితం గానే తెలంగాణలో బహుజనులు రాజ్యాధికారం వైపు అడుగులు వేస్తున్నారని అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని 16వ వార్డులో తమ పార్టీ అభ్యర్థిగా మాటూరి మౌనికను బరిలో నిలిపామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాటూరి మౌనిక, మహమ్మద్ మునవర్, రవి, చంద్రశేఖర్, సందీప్, పరశురాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థిపై దృష్టి సారించాలి

**- 100 శాతం ఫలితాలు రావాలి - వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**
**- ప్రతి రోజూ స్లిప్ టెస్ట్ పెట్టాలి - దానిపై సమీక్ష చేయాలి**
**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సూర్య రాజన్న సిరిసిల్ల

పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ప్రతి విద్యార్థిపై దృష్టి సారించాలని, 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో అన్ని ప్రభుత్వ విభాగాల హెచ్ఎంలు, బాధ్యులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా డీఈఓ జగన్ మోహన్ రెడ్డి జిల్లాలోప్రభుత్వ స్కూల్స్, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో మొత్తం 4,405 మంది విద్యార్థులు చదువుతున్నారని, మార్చి 14 వ తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా గత ఏడాది అన్ని ప్రభుత్వ విద్యాలయాల్లో పదో తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులు,ఎందరు పాస్ అయ్యారు.. ఎందరు ఫెయిల్ అయ్యారు.. దానికి కారణాలు ఏంటో అనే అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన దశ అని అన్నారు. ఈ దశలో చిన్న నిర్లక్ష్యం కూడా విద్యార్థుల జీవితంపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఉపాధ్యాయుడు తన బాధ్యతను పూర్తిగా అర్థం చేసుకుని అంకితభావంతో పని చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులను సామర్థ్యాల ఆధారంగా విభజించి, బలమైన విద్యార్థులు, సగటు విద్యార్థులు, వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, రోజువారీగా అదనపు బోధన తరగతులు, రిమీడియల్ క్లాసులు నిర్వహించాలని ఆదేశించారు. రేపటి నుంచి పరీక్షల వరకు రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి పరీక్షల వరకు నిరంతర శిక్షణ అందించాలని పేర్కొన్నారు. పరీక్షల భయాన్ని విద్యార్థుల నుంచి తొలగించేందుకు ఉపాధ్యాయులు ప్రోత్సాహకరంగా వ్యవహరించాలని అన్నారు. మోడల్ ప్రశ్నాపత్రాలు, గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలతో విద్యార్థులకు విస్తృతంగా అభ్యాసం చేయించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రగతిని సమీక్షించి, మార్కుల్లో మెరుగుదల కనిపించని చోట తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నిరంతరం గైర్హాజరు అవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో వ్యక్తిగతంగా మాట్లాడి, విద్యార్థులను పాఠశాలకు పంపేలా అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థుల చదువు, ప్రగతి, లోపాలపై తల్లి దండ్రులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ, అందరి



సహకారంతో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని చెప్పారు.జిల్లాలోని ప్రతి పాఠశాల ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని, ఒక్క విద్యార్థి కూడా ఫెయిల్ కాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి, పాఠశాలల పనితీరును పర్యవేక్షించాలని, అవసరమైన మార్గనిర్దేశనం అందించాలని ఆదేశించారు.పదో తరగతి ఫలితాల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు పొందేలా అందరూ సమిష్టిగా పనిచేయాలని కోరారు.

**- ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ అప్లై చేయించాలి**

జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతర విద్యార్థులతో ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ అప్లై చేయించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రతి స్కూల్ లో ఎందరు విద్యార్థులు అర్హత కలిగి ఉన్నారో చూడాలని, వారికి సంబంధించిన అన్ని సర్టిఫికెట్లు, బ్యాంక్ ఖాతాలు ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకుల నుంచి వచ్చేలా, ఆన్లైన్లో అప్లై చేసేలా ప్రతి స్కూల్ నుంచి ఒక ఉపాధ్యాయుడికి బాధ్యత అప్పగించి పనిని పూర్తి చేయించాలని సూచించారు.సమావేశంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఏ ఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, ఎంఈఓలు, డీసీఓలు, ప్రిన్సిపాల్లు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంను కలిసిన సర్పంచ్, ఎమ్మార్పీఎస్ నాయకులు

**- వెంకట్రావుపల్లే ఆర్టీసీ బస్‌ను పునః ప్రారంభించాలి**

సూర్య, ఇల్లంతకుంట



ఇల్లంతకుంట నుండీ సిద్దిపేట ఆర్టీసీ బస్ ను పునః ప్రారంభించాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మండలం లోని వెంకట్రావుపల్లె సర్పంచ్. చల్ల నవీన్ రెడ్డి.ఏమ్మార్పీఏస్ మండల అధ్యక్షులు మందరాజులు బుధవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.గతంలో సిద్దిపేట నుండీ వెంకట్రావుపల్లె మీదుగా బస్ 4 ట్రిప్పులు నడిచేదని, కరీంనగర్ నుండి బెజ్జంకి మీదుగా. ఇల్లంతకుంటకు 3 ట్రిప్పులు నడిపించాలని కోరడం జరిగిందని కోరారు. స్పందించిన మంత్రి 10 రోజుల్లో ప్రారంభించేలా కృషి చేస్తానని చెప్పినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మామిండ్ల కనకరాజు, ఉమ్మెంతల సంపత్ రెడ్డి, బత్తినీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవనానికి భూమి పూజ

**- పది లక్షల ఈజీఎస్ నిధులు మంజూరు**

సూర్య బోయినపల్లి



మండలంలోని తడగొండ గ్రామంలో వివో మహిళా సంఘ భవనానికి భూమి పూజ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ చేపూరి వెంకటేష్, పిఆర్డి ఈ విష్ణువర్ధన్, పిఆర్ఏ ఈ సాయి తేజ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి ద్వారా తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయాలని లక్ష్యంలో భాగంగా మహిళలు ఆర్థికంగా వ్యాపార పరంగా అన్ని రకాలుగా ముందంజలో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన అని ఈ సందర్భంగా అన్నారు. వివో భవనానికి ఈజీఎస్ 10 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు, వార్డ్ సభ్యులు, మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు గ్రామంలోని మహిళా సంఘ భవన నిర్మాణానికి నాంది పలకడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.

## పెయింటింగ్ కోసం రూ. లక్ష పదివేలు విరాళం

సూర్య, ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండలం దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనంకు పెయింట్ వేయించుటకు కొరకు స్ట్రీట్ కాస్ ఎన్జీవో సంస్థ ఐఏఆర్ఈ కళాశాల హైదరాబాద్ విద్యార్థిని విద్యార్థులు రూ.ఒక లక్ష పదిహేను వేలు విరాళంగా స్కూల్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు తూంకుంట నరేందర్ రెడ్డికి అందించినట్లు తెలిపారు. గతంలో విద్యార్థిని విద్యార్థులకు హౌస్ డ్రెస్సెస్, షూలకు రూ.60 వేలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి, సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సేవాగుణం చేయడం గొప్ప విషయ మని, స్ట్రీట్ కాస్ ఐఏఆర్ఈ సంస్థ వారు అందించి



నటువంటి వస్తువులను సద్వినియోగం చేసుకొని విద్యార్థిని విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, పాఠశాలకు గ్రామానికి పేరు తేవాలని కోరారు. స్ట్రీట్ కాస్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత విక్రం స్ట్రీట్ క్రాస్ అధ్యక్షులు ఆదిత్య, వైస్ ప్రెసిడెంట్ సాయినాథ్ రెడ్డి, చారితార్థ, అఖిల్ నవ్య,లాస్య, నైనిత, ఉపాధ్యాయులు శ్రీను, సురేష్ శ్రీనివాస్,ఆనంద్,సంజీవ్, శ్రావణ్ పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి... సేవకునిగా ఉంటా...

**- 16వ వార్డు బీజేపీ అభ్యర్థి గజ్జల జగన్**

సూర్య సిరిసిల్ల



సిరిసిల్ల పట్టణంలోనీ 16వ వార్డులో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు ఒక సారి అవకాశం ఇస్తే ప్రజలకు సేవకునిగా ఉంటానని గజ్జల జగన్ విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో, స్థానిక కేంద్ర మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో తాను పని చేసి వార్డు అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని జగన్ తెలిపారు.గతంలో లేని విధంగా వార్డు అభివృద్ధి చేసి చూపిస్తానని తనకు అవకాశం ఇచ్చి ఆదరించాలని వార్డు ప్రజలకు గజ్జల జగన్ విజ్ఞప్తి చేశారు.



## అభివృద్ధి చేసి చూపిస్తాం అవకాశం ఇవ్వండి

**- బీఆర్ఎస్ అభ్యర్థి లైషెట్టి లావణ్య సంతోష్**

సూర్య వేములవాడ



వేములవాడ 22వ వార్డు కౌన్సిలర్గా బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న లైషెట్టి లావణ్య సంతోష్ ప్రజల ఆధార అభిమానాలు పొందుతున్నారు. గతంలో అనేక సేవా కార్యక్రమంలో ముందుండి పనిచేసిన లావణ్య సంతోష్ దంపతులకు మొదటిసారి అవకాశం రావడంతో ప్రజలకు నేరుగా సేవ చేయడానికి బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్నారు. వార్డులో ఉన్న సమస్యలపై తమకు సంపూర్ణ అవగాహన ఉన్నదని పరిష్కారం కోసం నీతి నిజాయితీతో పని చేస్తామని తెలిపారు.అందరికీ అందుబాటులో ఉంటూ బీఆర్ఎస్ అధినేత కేసిఆర్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మరియు వేములవాడ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహ రావు నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమం కోసం తమ గళం వినిపిస్తామని తెలిపారు. గతంలో లేని విధంగా వార్డు అభివృద్ధి చేసి చూపిస్తామని తమకు అవకాశం ఇచ్చి ఆదరించాలని వార్డు ప్రజలకు లావణ్య సంతోష్ విజ్ఞప్తి చేశారు.





## మైనర్ బాలునిపై వేధింపు కేసు నమోదు

సూర్య చందుర్తి




ఇంస్టాగ్రామ్ ద్వారా మైనర్ బాలికకి అసభ్యకరమైన మెసేజ్లు చేస్తూ, ఫొటోలు పంపించి ప్రేమిస్తున్నానంటూ వేధిస్తున్న మైనర్ బాలుడు పై కేసు నమోదు చేసి విచారణ అనంతరం మైనర్ బాలుడిని బుధవారం రోజున జువైనైల్ బోర్డు ముందర సత్ప్రవర్తన గురించి ప్రవేశ పెట్టడం జరిగిందని ఒక ప్రకటనలో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.సిఐ తెలిపిన కథనం ప్రకారం మైనర్ బాలుడు తన ఇంస్టాగ్రామ్ ఐడి నుండి మైనర్ బాలిక ఇంస్టాగ్రామ్ ఐడికి అసభ్యకరమైన సందేశాలు పంపిస్తూ తనను ప్రేమించాలని లేదంటే మీ తల్లిదండ్రులకు నీ గురించి అసభ్యకరంగా చెప్తానంటూ బెదిరిస్తున్నడని దరఖాస్తు మేరకు మైనర్ బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, తెలిపారు ఎవరైనా సోషల్ మీడియా వేదికగా అసభ్యకరమైన సందేశాలు పంపిస్తూ అమ్మాయిలను వేధించినట్లు ఫిర్యాదు అందినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అన్ని వర్గాలకు సమాన అవకాశాలు అందాలి

## - సోషల్ జస్టిస్ డే వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోషల్ జస్టిస్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం జరిగేల పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం తో పాటు ఫిబ్రవరి 4, నాడు సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సోషల్ జస్టిస్ డే సందర్భంగా ప్రభుత్వం వివిధ సామాజిక వర్గాల అభివృద్ధికి అనేక రకాల సంక్షేమ పథకాలను అమలుపరుస్తుందని తెలిపారు. మహనీయులు, పెద్దలు సూచించిన విధంగా సమసమాజ స్థాపనకు అందరు కలిసి కట్టుగా కృషి చేయాలని తెలిపారు.



అనంతరం సోషల్ జస్టిస్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం వివిధ పోటిల్లో పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శన కళాజాత బృందం ప్రదర్శన అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి.రాజ గౌడ్, బి.సి, వెల్ఫేర్ అధికారి జి.సునీత, మైనార్టీ అభివృద్ధి అధికారి చిత్రు, జిల్లా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా విద్యాధికారి కె. రాము, వివిధ స్థాయిల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో హకిమ్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవీ కాలం ముగిసినా ప్రజాసేవలోనే......!

- **ముస్సిపల్ చైర్ పర్సన్ గా కొనసాగింది కొద్ది నెలలే**
- **గతి తప్పిన మున్సిపాలిటీని గాడిలో పెట్టిన నాయకురాలు**
- **40వ వార్డు నుండి మరోసారి బరిలో అడువాల జ్యోతి లక్ష్మణ్**
- **నీరాజనం పలుకుతున్న జగిత్యాల ప్రజలు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సర్వసాదారణంగా పదవీ కాలం ముగిసిన తర్వాత మళ్లీ అవకాశం వచ్చే వరకు స్వంత పనులు చక్కబెట్టుకోవడం ప్రజాప్రతినిధులకు పరిపాటి కాగా పదవీ కాలం ముగిసినా ప్రజాసేవలోనే తరించే వారు కొందరే ఉంటారు. అందులోనూ మహిళా ప్రజా ప్రతినిధులు ఇంటికే పరిమితమవుతుంటారు. అయితే జగిత్యాల పట్టణంలోని అప్పటి 36 వార్డు నుండి కౌన్సిలర్గా గెలుపొందిన అడువాల జ్యోతి లక్ష్మణ్ జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్గా కొద్ది నెలలే కొనసాగి పదవీ కాలం ముగిసినా ప్రజాసేవలోనే నిమగ్నం అయ్యారు. ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చేపట్టే అభివృద్ధి పనుల్లో ముందు వరుసలో ఉండి పాలనలో తన వంతు సహాయం అందించారు. పదవీ కాలం పూర్తయిన దాదాపు సంవత్సర కాలం పదవిలో కొనసాగినట్టే బాధ్యతగా పట్టణ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో పాటు మాజీ మంత్రి జీవన్ రెడ్డిల సూచనలు, సలహాలు పాటిస్తూ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఎలాంటి లాబాపేక్ష లేకుండా తన భర్త లక్ష్మణ్ సహాయ సహకారాలతో చైర్ పర్సన్ గా సుమారు 11 నెలలు కొనసాగి అప్పటికే గాడి తప్పిన జగిత్యాల మున్సిపాలిటీని గాడిలో పెట్టి తనదైన శైలిలో పాలన కొనసాగించారు. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి బరిలో నిలిచి చైర్ పర్సన్ గా తన పదవీ కాలం సరిపోక చేయలేని అభివృద్ధిని చేసి చూపడమే లక్ష్యంగా ప్రస్తుత 40 వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ స్థానం ఈసారి బిసి మహిళకు కేటాయించగా మరోసారి చైర్ పర్సన్ కోసం గట్టి ప్రయత్నం చేస్తూ ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు.



అడువాల జ్యోతి లక్ష్మణ్ చైర్ పర్సన్గా పని చేసిన కొద్దికాలంలోనే చేసిన అభివృద్ధికి ఆకర్షితులైన జగిత్యాల పట్టణ ప్రజలు మరోసారి చైర్ పర్సన్గా ఎన్నికై పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో అడువాల జ్యోతి లక్ష్మణ్ విజయం కోసం ఓటర్లు స్వచ్ఛందంగా తరలి వచ్చి ప్రచారంలో పాల్గొని వారి గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నారు. అడువాల జ్యోతి లక్ష్మణ్ మేనిఫెస్టోకు ఆకర్షితులవుతున్న ఓటర్లు మరోసారి వార్డులో భారీ మెజారిటీతో గెలుపొందడమే కాకుండా పార్టీ అధిష్టానం ఆశీస్సులతో చైర్ పర్సన్గా ఎన్నికవడం ఖాయం అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అభివృద్ధి అంటే పక్కింటికి కన్నం వేయడమా?

## - ఎమ్మెల్యే సంజయ్ పక్కింటి సంసారంలో చిచ్చు పెట్టడం మానుకో
## - ఇప్పటికైన ఏ పార్టీలో ఉన్నారో తెలుసుకున్నారు
## - ఎమ్మెల్యే పై మాజీ మంత్రి జీవన్ రెడ్డి వ్యాఖ్యలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అభివృద్ధి అంటే పక్కింటికి కన్నం వేయడమా అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ఉద్దేశించి ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో బుధవారం విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడారు. జగిత్యాల ఎమ్మెల్యే పార్టీ ఫిరాయింపుపై ఎమ్మెల్యే పార్టీ మారలేదని స్పీకర్ తీర్పు ఇచ్చారు. ఎమ్మెల్యే బీ ఆర్ ఎస్ పార్టీ అని స్పష్టం చేశారు. ఇప్పటికైన ఏ పార్టీ లో ఉన్నారో తెలుసుకున్నారు సంతోషం. చట్ట సభలకు ఎన్నికైన వారు ఎవరైనా రాజ్యంగ విలువలకు కట్టుబడి ఉండాలి అన్నారు. 20 నెలల్లో జగిత్యాల శాసన సభ నియోజక వర్గ అభివృద్ధికి చేసింది ఏమిటి చెప్పాలి అన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మంజూరు చేసిన నిధులు ఖర్చు కాకుంటే, తిరిగి అవే నిధులు తాను తీసుకు వచ్చినట్లు చెప్పుకుంటున్నారు. ఇదేనా మీరు సాధించిన అభివృద్ధి అన్నారు. ముఖ్యమంత్రి తో కలిసి పని చేస్తున్న అని చెపుతున్నారు. గత మున్సిపాలిటీ లో 16 మంది కమిషనర్లు బదిలీ, అవినీతి ఆరోపణలతో, అప్రతిష్ట పలు కావడం మీ పాలనకు నిదర్శనం. పదేళ్లు పోరాటం చేసిన కార్యకర్తలను అందరినీ పక్కకు నెట్టి అధికారం చెలాయిస్తున్నది మీరేగా ప్రజలు అంతా గమనిస్తున్నారు. ప్రజలు మార్పు కోరేందుకు సిద్ధంగా ఉన్నారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కాళ్ళల్ల కట్టే అడ్డం పెట్టడం మానుకో అని హితవు పలికారు. నా కాంగ్రెస్ కుటుంబంలో చిచ్చు పెట్టవద్దు అన్నారు.



# మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

## - రెండవ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి


**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఇందులో జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు సమక్షంలో రెండవ రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలనే ఉద్దేశంతో ఈ రాండమైజేషన్ చేపట్టినట్లుగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారి కె. రాము, కలెక్టరేట్ ఏవో హకిమ్, ఈడిఏం మమత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక

**సూర్య కొడిమ్యాల**



కరీంనగర్ జిల్లా నగునూరు గ్రామంలో ఫిబ్రవరి 1వ తేదీన నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సబ్ జూనియర్ వాలీబాల్ పోటీల్లో కొడిమ్యాల మండలానికి చెందిన మోడల్ స్కూల్ విద్యార్థి సీ.హెచ్.శివ సాత్విక్ ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. మోడల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న శివ సాత్విక్ చక్కటి ఆటతీరు ప్రదర్శించి, ఈ నెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లా కమ్మరిపల్లి గ్రామంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణంగా మారింది. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి. లావణ్య, ఫిజికల్ డైరెక్టర్ డి. అనూప్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించి, రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# లొంక రామన్న దేవాలయా యజ్ఞశాలకు నిర్మాణానికి విరాళం

**సూర్య-కథలాపూర్**



మండలంలోని పోతారం గ్రామ శివారులో ఉన్న శ్రీ లోంక రామేశ్వరాలయం వద్ద నిర్మించే యజ్ఞశాలకు బుదవారం భక్తులు విరాళం అంద జేసినట్లు సర్పంచి ధర్మపురి స్వప్న-జలంధర్ తెలిపారు. దేవాలయం వద్ద నూతనంగా నిర్మించబోయే యజ్ఞ శాలకు కల్లూరి కొమురయ్య-లాస్మవ్వ దంపతుల కుమారుడు రాజేందర్-ల రూ: 51116, తొట్ల హనుమంతు -మల్లు దంపతుల కుమారుడు కొండ మల్లయ్య-భూమలు రూ: 50101 లు విరాళంగా దేవాలయానికి అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు ఉన్నారు.

# మతిస్థిమితం లేని వృద్ధురాలు ఆత్మ హత్య

**సూర్య - కథలాపూర్**



మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన బుచ్చిరాజు (60) అనే మతి స్థిమితం లేని వృద్ధురాలు బుదవారం ఆత్మ హత్య చేసుకున్నట్లు ఎస్సై రవి కిరణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని సంవత్సరాలుగా ఆనారోగ్యంతో భాద పడుతూ పలు ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మ హత్య చేసుకున్నట్టు తెలిపారు. మృతురాలి భర్త పోత లింగన్న ఇచ్చినా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. పంచనామా కోసం శవంను పోస్టు మార్టం నిమిత్తం కోరుట్ల ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.





# నాణ్యతకు అధిక ప్రాధాన్యతనిస్తూ లక్ష్యాలను సాధించాలి

**- ఇకపై రోజుకు 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలి**

**- 15.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యంగా పని చేయాలి**

**- ఏరియా జీఎంలకు సీఎండీ డి. కృష్ణ భాస్కర్ ఆదేశం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

నిర్దేశిత లక్ష్యాల సాధనతో పాటు ముఖ్యంగా నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నాణ్యత గల బొగ్గును మాత్రమే వినియోగదారులు కోరుతున్నారని, ఈ దిశగా అన్ని రకాల చర్యలు తీసుకోవాల్సిందిగా సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ  డి. కృష్ణ భాస్కర్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన బొగ్గు ఉత్పత్తి, రవాణా, నాణ్యత  తదితర అంశాలపై సంస్థ డైరెక్టర్లు మరియు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు బొగ్గు మార్కెట్లో



వినియోగదారులు తమకు అవసరమైన నాణ్యత గల బొగ్గును మాత్రమే స్వీకరిస్తున్నారని, కనుక బొగ్గు పరిమాణం కన్నా బొగ్గు నాణ్యత ప్రమాణాల పెంపుదలకు గట్టి చర్యలు తీసుకోవాలని ప్రతీ అధికారి, ఉద్యోగి ఈ దిశగా శ్రమిస్తేనే సంస్థకు భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఏడాది పలు కారణాల వల్ల నెలవారీ ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కొంత వెనుకబడి ఉన్నామని, అయినప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం చివరి వరకు ప్రతీ రోజూ కనీసం 2.20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.40 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 15.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యంగా పని చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో వివిధ ఏరియాల జనరల్ మేనేజర్లు తమ ఏరియాల్లో సాగుతున్న ఉత్పత్తి ప్రక్రియను వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్, ఫైనాన్స్) గౌతమ్ పోట్రు, డైరెక్టర్ (ఈఅండ్ఎం)ఎం. తిరుమల రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) బి. వెంకన్న, జిఎం (కో ఆర్డినేషన్ & మార్కెటింగ్) టి. శ్రీనివాస్, కార్పొరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జీఎంలు, అధికారులు పాల్గొన్నారు.

# వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుదటమైన చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సోషల్ జస్టిస్ డే వేడుకలలో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 4, 2024 నాడు తెలంగాణ ప్రభుత్వ కేబినెట్ కుల సర్వే నిర్వహణకు,ఎస్సి కుల వర్గికరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో శాస్త్రీయంగా కుల సర్వే ప్రభుత్వం నిర్వహించిం




దని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం క్యాబినెట్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ఫిబ్రవరి 4వ తేదీ నాడు సోషల్ జస్టిస్ రోజుగా జరుపుకుంటామని అన్నారు. సోషల్ జస్టిస్ రోజు నాడు సమాజంలో రావాల్సిన సామాజిక మార్పుల పై చర్చిస్తామని, ప్రజల నుంచి అభిప్రాయాలను తీసుకొని భవిష్యత్తులో మరింత మెరుగ్గా సోషల్ జస్టిస్ డే నిర్వహిస్తామని అన్నారు. సోషల్ జస్టిస్ డే సందర్భంగా ప్రభుత్వం వివిధ సామాజిక వర్గాలకు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కట్టుదిట్టమైన కృషి చేయడానికి మరోసారి కంకణ బద్ధులై ముందుకు సాగేలా అధికార యంత్రాంగానికి సోషల్ జస్టిస్ వేడుకలు ప్రేరేపితం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధికారులు తో కలిసి కలెక్టర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, కలెక్టరేట్ ఏవో బి. ప్రకాష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో 'స్టార్ పెర్ఫార్మర్' అవార్డుల ప్రదానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపేందుకు ప్రతి నెల ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి అందించే 'స్టార్ పెర్ఫార్మర్' అవార్డులను ఫిబ్రవరి నెలకు గాను బుధవారం ప్రకటించారు. తమ విభాగాల్లో అంకితభావంతో పనిచేసి, ప్రత్యేక ప్రతిభ కనబరిచిన డాక్టర్ సాయి భవాని,  ల్యాబ్ టెక్నీషియన్ శ్రీ పి. అజయ్‌లను 'స్టార్ పెర్ఫార్మర్లు'గా ఎంపిక చేసి ఆసుపత్రి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ వారికి అవార్డులను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆసుపత్రికి వచ్చే రోగులకు మరింత పారదర్శకంగా, నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ అవార్డులను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ప్రతి నెల అన్ని కేటగిరీల సిబ్బంది పనితీరును సమీక్షించి, వారిలో ఉత్తములను గుర్తించడం ద్వారా మిగిలిన వారిలో కూడా పోటీతత్వం, బాధ్యత పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ విజయ్ కుమార్, ఆర్ఎమ్ఓ, నర్సింగ్ సూపరింటెండెంట్ జమున, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు పెద్దపల్లి క్లస్టర్ పరిధిలోని ధర్మారం, పెద్దపెల్లి,పాలకుర్తి అంతర్గాం నాలుగు మండలాలకు సంబంధించిన సాంకేతిక సహాయకులు మరియు క్షేత్ర సహాయకులను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న పనులపై సమీక్ష సమావేశం మండల పరిషత్ కార్యాలయం ధర్మారంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రతి గ్రామ పంచాయతీకి 50 మందికి తగ్గకుండా కూలీలు పనికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం. ప్రతి గ్రామపంచాయతీలో నర్సరీలో బ్యాగు పిల్లింగ్ పూర్తి చేసి విత్తనాలు పెట్టించడం మరియు వ్యక్తిగత పనులను పూర్తి చేయడం. 30% కంటే తక్కువ ఉన్న పనులను మార్చిలోపు పూర్తి చేయుటకు ఆదేశించడం జరిగింది అలాగే ఎస్‌బీఎంలో బాగంగా  వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం సంబంధించిన పనులను కూడా సమీక్షించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో గౌరవ గ్రామీణ అభివృద్ధి అధికారి కాలిందిని, అడిషనల్ డిఆర్‌డిఓ ప్రవీణ్ కుమార్, ధర్మారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుమ లత, అనిల్ డీఆర్ పి. మధుకర్ ప్లాంటేషన్ సూపర్వైజర్ మరియు ఏపీఓ జెఈలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి టి రవిని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం రాత్రి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి మండలం రాఘవపురం గ్రామ పంచాయతీ గ్రేడ్ ఫోర్త్ పంచాయతీ కార్యదర్శి టి రవి గ్రామంలో వసూలైన ఇంటి పన్నుల డబ్బులు 6,64,977 రూపాయలకు గాను, 223,729 రూపాయలు మాత్రమే గ్రామపంచాయతీ జనరల్ ఫండ్ ఖాతాలో జమ చేసి, 4,41,248 రూపాయలు మొత్తాన్ని నిబంధనలకు విరుద్ధంగా తన వద్ద ఉంచుకొని, అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలతో క్రమశిక్షణ చర్యలో భాగంగా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణ పూర్తయ్యేంతవరకు గ్రామం గాని, మండలం గాని అనుమతి లేకుండా విడిచి వెళ్లకూడదని ఆదేశాలు జారీ చేశారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా లాప్రోస్కోపిక్ సర్జరీలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లా ప్రధాన ఆసుపత్రి అత్యాధునిక వైద్య సేవలకు కేంద్రంగా మారుతోంది. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో అధునాతన శస్త్రచికిత్సలు నిర్వహిస్తూ పేదల పాలిట వరంగా మారుతోంది. బుధవారం గోదావరిఖని పట్టణానికి చెందిన ఇద్దరు మహిళలకు గాల్ బ్లాడర్‌లో ఉన్న రాళ్లను (Gall Bladder Stones) లాప్రోస్కోపిక్ పద్ధతిలో విజయవంతంగా తొలగించారు. గత కొంతకాలంగా కుడివైపు కడుపునొప్పితో బాధపడుతున్న ఇద్దరు మహిళలు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రాగా వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి, గాల్ బ్లాడర్‌లో రాళ్లు ఉన్నట్లు నిర్ధారించారు. ప్రముఖ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి నేతృత్వంలో వైద్య బృందం వీరికి 'లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ' శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ శస్త్రచికిత్సలో పాల్గొన్న డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రామం, డాక్టర్ భవానిలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పెంచికలపేట గ్రామంలో పశు వైద్య శిబిరం

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెంచికలపేట గ్రామం లో ఎన్ఎస్ఎస్ క్యాం పులో భాగంగా పశు వైద్య విద్యాలయం-పశు వైద్య కళాశాల హైదరాబాద్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్, పశు సంవర్ధక శాఖ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం సర్పంచ్ పల్లె మాధవి నారాయణ నిర్వహించారు. ఈ పశు వైద్య శిబిరంలో 405 పశువులకు చూలు నిర్ధారణ పరీక్షలు, గర్భకోశ వ్యాధి చికిత్సలు చేయడం జరిగింది. ఈ పశు వైద్య శిబిరానికి ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్, పశువైద్యాధికారి డా. జె.అనిల్ కుమార్, పశు వైద్య కళా శాల ప్రొఫెసర్లు, విద్యార్థులు, గ్రామ కార్యదర్శి, గోపాలమిత్రలు భానుచం దర్, నర్సింగ్ పాల్గొన్నారు.

## 5, 7 తేదీల్లో ప్రత్యేక పశువైద్య శిబిరాలు

**- జాతీయ సేవా పథకం కింద నిర్వహణ**

**సూర్య - ఎలిగేడు**

జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)లో భాగంగా నిపుణులైన పశు వైద్యులచే ఈ నెల 5, 7 తేదీల్లో ప్రత్యేక పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశు వైద్యాధికారి ఝాన్సీ తెలిపారు. ఈ నెల 5న సుల్తాన్‌పూర్, 7 న ముప్పిరి తోట,నర్సాపూర్ గ్రామా ల్లో వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శిబిరాల్లో జబ్బుపడిన పశువులకు చికిత్స, గర్భకోశ వ్యాధుల నిర్ధారణ, చికిత్స, చూలు నిర్ధారణ పరీక్షలు, ఎదకు రాని పశువుల చికిత్స, ఎలిక పాములు (దూడలకు) వ్యాధి నిరోధక టీకాలు వేయనున్నట్లు తెలిపారు. పశు పోషణ, పశు సంరక్షణపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఝాన్సీ కోరారు.

### భూ రికార్డులపై భరోసా కల్పించేలా

# లైసెన్స్ సర్వేయర్‌లు పని చేయాలి

### - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

భూ రికార్డులపై రైతులకు, యాజమాన్యులకు భరోసా కల్పించేలా లైసెన్స్ సర్వేయర్‌లు పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలి పారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బుధవారం అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి శిక్షణ పూర్తి చేసుకున్న 61 మంది సర్వేయర్లకు ధృవీకరణ లైసెన్స్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ పేద ప్రజల కష్టాలను తొలగించేందుకు రైతులకు చుట్టంగా ఉండే విధంగా అద్భుతమైన భూ భారతి చట్టం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. భూ భారతి చట్టం నియమ నిబంధనలు కూడా 90 రోజుల్లో ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్న విధంగా భూములకు భూ దార్ ప్రవేశపెడతామని మాట ఇచ్చామని, దీని కోసం అవసరమైన మేర లైసెన్స్



సర్వేయర్ లు అందుబాటులో ఉండే విధంగా వివిధ రాష్ట్రాలలో అధ్యయనం చేసి ప్రైవేట్ సర్వేయర్ లను ప్రవేశపెట్టామని అన్నారు. లైసెన్స్ సర్వేయర్ లుగా పనిచేసేందుకు ఆసక్తిగల 10 వేల 120 మంది అభ్యర్థి నుంచి దరఖాస్తుల స్వీకరించి మొదటి విడతలో 6500 మందికి అవసరమైన శిక్షణ అందించి జెఎన్టీ యూ ద్వారా నిర్వహించిన పరీక్షలు ఉత్తీర్ణత సాధించిన 3511 మందికి గతంలో లైసెన్స్ లను ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశామని అన్నారు. రెండవ విడత లో మరో 6 వేల మధ్య అభ్యర్థులకు శిక్షణ అందించి పరీక్షలు పెడితే 2 వేల మంది ఉత్తీర్ణత సాధించారని , నేడు మన పెద్దపల్లి జిల్లాలో అర్హత సంపాదించిన 61 మంది అభ్యర్థులకు లైసెన్సులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ లను మండలాల వారీగా ప్రతి అందుబాటులో ఉన్న భూమి ఆధారంగా అలాట్మెంట్ చేస్తామని అన్నారు. భూములు ఉన్న రైతులకు భరోసా కల్పించే భూ భారతి చట్టం అమలు కోసం సర్వేయర్ లకు ఆధునిక సాంకేతిక వినియో గించేందుకు రోవర్స్ సామాగ్రి ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి సోమేశ్వర్, ఆర్.డి.ఓ. గంగయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిపై అభ్యర్థులకు అవగాహన

**సూర్య, హుజూరాబాద్**

హుజూరాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నియమావళిపై హుజూరా బాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ అవ గాహన సదస్సులో హుజు రాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల బరిలో 30 వార్డులకు సంబంధి చిన 143 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల జనరల్ అబ్జర్వర్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) జి. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని అన్నారు. అభ్యర్థులు ఖర్చు చేసే





వాటిని ఎస్ఎస్టి, వివిస్టి బృందాలు పరిశీలిస్తా యన్నారు. పోటీ చేసే అభ్యర్థి తన వద్ద రూ. 10,000ల కన్నా ఎక్కువగా ఉంచుకొని ప్రచా రములో పాల్గొనకూడదని, ఒక అభ్యర్థి యొక్క మొత్తం ఎన్నికల ఖర్చు రూ. 1,00,000 ల వరకు మాత్రమే బ్యాంకు అకౌంట్ ద్వారా మాత్రమే ఖర్చు చేయాలని అన్నారు. ఒక అభ్యర్థి యొక్క వాల్ పోస్టర్ పైన మరొక అభ్యర్థి యొక్క వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీల పైన ఫ్లెక్సీలు అంటించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరి శీలకులు మహ్మద్ జలాలోద్దీన్ అక్బర్, ముంజల శ్రీనివాస్, అసిస్టెంట్ ఎలక్షన్ అబ్జర్వర్లు ఎం. మనోహర్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్, కరీంనగర్ జిల్లా డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్, సయ్యద్ ముసాబ్ అహ్మద్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ మున్సిపల్ కమిషనర్, ముసబ్ అహ్మద్, ఎక్సైజ్ శాఖ, హుజూరాబాద్ ఎస్ఐ తమ్మిశెట్టి వినోద్ కుమార్, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ నాయిని అశ్విని గాంధీ, మాస్టర్ ట్రైనర్ తాళ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆలోచించి అభివృద్ధికి ఓటు వేయండి...

### - ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**05 సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డిని గెలిపిస్తే అల్గునూరు సమగ్ర అభివృద్ధికి పాటుపడతామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం అల్గునూరులో మున్నూరు కాపులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ జరిగే ఎన్నికల పోలింగ్ లో చేతి గుర్తుకు ఓట్లేసి కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డిని గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో గోపు మల్లారెడ్డిని ఆశీర్వదిస్తే అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామన్నారు. ఇప్పటికే అల్గునూరులో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, ఇంకా చేపటాల్సిన వాటిని త్వరలో ప్రారంభిస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కుల సంఘాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతున్నదని చెప్పారు. అల్గునూరు అన్నా. అల్గునూరు గ్రామంపైన, ముఖ్యంగా అల్గునూరు ప్రజలపైన తనకు ప్రత్యేక అభిమానమని, కష్టకాలంలో తనకు వెన్నంటి ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేసి మరోమారు అభిమానాన్ని చాటుకున్నారు. తన మాదిరిగా స్థానికుడైన గోపు మల్లారెడ్డిని కూడా ఆదరించి అక్కున చేర్చుకోవాలని ఆయన కోరారు. గ్రామాభివృద్ధి విషయంలో ఎవరూ ఎలాంటి అనుమానాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, ఎవరి అంచనాలకు అందని విధంగా అల్గునూరును అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామన్నారు. అన్ని కుల సంఘాలను అభివృద్ధి పర్చాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం పని చేస్తున్నదని కవ్వంపల్లి చెప్పారు. కుల సంఘాలకు ప్రభుత్వ స్థలాలు ఇవ్వడమే కాకుండా వాటి నిర్మాణాలకు నిధులు కూడా మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు చెప్పే మాటలను నమ్మవద్దని, అన్నివర్గాల అభివృద్ధికి పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీనే ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సల్ల రవీందర్, పార్టీ నాయకులు కంది లక్ష్మీనారాయణ రెడ్డి, చిందం కిష్టయ్య, కంది అశోక్ రెడ్డి, దాసం నాగేందర్, జాప రాఘవ రెడ్డి, జేవీ మల్లారెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, సింగం శ్రీనివాస్, ప్రశాంత్ గౌడ్, ఎం.స్వాతి శ్రీకాంత్ గౌడ్, అట్ల అనిల్ కుమార్ ముదిరాజ్, తొర్తి అరవింద్ తోపాటు మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పుల్లెంగల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పోలంపల్లి గ్రామ యువతకు క్రీడా సామగ్రి పంపిణీ

**సూర్య తిమ్మాపూర్**



పోలంపల్లి గ్రామంలో పుల్లెంగల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో యువతకు క్రీడ లను ప్రోత్సహించే ఉద్దేశంతో క్రీడా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన సుమారు 150 మంది యువతకు ఉపయోగపడే విధంగా 10 వాలీబాల్‌లు, 5 వాలీబాల్ నెట్లు మరియు 5 క్రికెట్ బ్యాట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పుల్లెంగల సేవా ట్రస్ట్ చైర్మన్ నవీన్ పుల్లెంగల మాట్లాడుతూ, గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడమే ట్రస్ట్ ముఖ్య లక్ష్యమని తెలిపారు. క్రీడలలో ఆసక్తి ఉన్న యువతకు అవసరమైన అన్ని విధాల సేవలు అందిస్తామని, రాష్ట్ర స్థాయి మరియు జాతీయ స్థాయి పోటీలకు వెళ్లేలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండి సన్నీతో పాటు ఇతర ప్రముఖులు పాల్గొ ని యువతను ఉత్సాహపరిచారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు ఎంతో అవసరమని పాల్గొన్న వారు అభిప్రాయ పడ్డారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పోషక హారం పంపిణీ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం నాగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ అప్పాల నాగభూషణం ఆధ్వ ర్యంలో చిన్నపిల్లల ఆరోగ్యాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని బాలామృతం, కోడిగుడ్ల పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. చిన్నారులు వయసుకు తగిన ఎత్తు, బరువు సాధించి ఆరో గ్యంగా ఎదగాలనే ఉద్దేశంతో ఈ పోషకాహారం అందజేశారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడీ టీచర్ అంజలి, వార్డు మెంబర్లు రమేష్, ప్రశాంత్, లక్ష్మణ్, రామచంద్రం, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### - కేకే మహేందర్ రెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మూడ వ వార్డు విద్యాన గర్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యాల యాన్ని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ప్రారంభించారు. సిరిసిల్ల పట్టణంలోని మూడవ వార్డ్ విద్యానగర్లో అవార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాముని వనిత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని కేకే మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రజా పాలన పేరిట అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణాధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప రెడ్డి పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ కుటుంబాన్ని పరామర్శించిన మేకల సంఘం నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోశం తండ్రి కండె మల్లయ్య ఇటీవల మృతి చెందగా మేకల సంఘం నాయ కులు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుం బాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. (సెంటినరీ కాలనీ మేకల మార్కెట్ సంఘం) ఒర్రె సది, ఒర్రె సురేష్, బత్తిని ప్రశాంత్, తిరు పతి, వెంకన్న, వివిధ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వంతోనే అభివృద్ధి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





సామాజిక సమానత్వం ద్వారానే అన్ని వర్గాలు, తద్వారా దేశం అభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. భగత్ నగర్ లోని ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో 'తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. దివ్యాంగులు, నిరుపేదలందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, వృద్ధులకు న్యాయం, సేవా అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అందరూ ఐక్యంగా ఉంటూ ఒకరికి ఒకరు సహకరించుకుంటూ సమాజాన్ని గొప్పగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. విద్యార్థులు గొప్ప ఆశయంతో ముందుకు వెళ్లాలని, ముఖ్యంగా బాలికలు ఉన్నత విద్య అభ్యసించి ఉపాధి అవకాశాలతో ఆర్థిక సాధికారత సాధించాలని తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వసతి గృహాన్ని సందర్శించారు. హాస్టల్లో విద్యార్థుల కోసం అమర్చిన గీజర్, పలు సౌకర్యాలు పరిశీలించారు.

## బీఆర్ఎస్ నేత గంగాధర లక్ష్మయ్యకు ప్రమాదం

**- ఆస్పత్రిలో పరామర్శించిన గంగుల, వినోద్ కుమార్**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ మల్కాపూర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగాధర లక్ష్మయ్య 16వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొని తిరిగి వస్తుండగా ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలిసిన వెంటనే మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్పందించి గంగాధర లక్ష్మయ్యను ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. ఎన్నికల సమయంలో ఇలాంటి ఘటన జరగడం బాధాకరమని, తండ్రి-కొడుకులు పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారని ఆయన తెలిపారు. అలాగే మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ కూడా ఆస్పత్రికి వెళ్లి గంగాధర లక్ష్మయ్యను పరామర్శించారు. ఎన్నికల వేళ ఇలాంటి సంఘటనలు బాధ కలిగిస్తాయని పేర్కొంటూ, పార్టీ నాయకులకు ఏ సమస్య వచ్చినా అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## మోటార్ స్టార్టర్ ఎత్తుకెళ్లిన దొంగలు...

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలో రెండు రోజుల క్రితం బోర్ లో నుండి మోటార్ తీసి దానికి సంబంధించిన స్టార్టర్ కూడా గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. మోటార్ నెల రోజుల క్రితం బండి సంజయ్ నిధుల నుండి ఎస్సీ కాలనీలో పెట్టారు. గమనించిన స్థానికులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీస్ శాఖ ప్రత్యేకంగా దృష్టి సారించి చోరీలను నియంత్రించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## "పందికుంటపల్లి"లో వీధులన్నీ "క్లీన్ అండ్ గ్రీన్"

**- రోడ్ల పక్కన చెట్ల "కొమ్మలు తొలగించిన" జిపి కార్మికులు**

**- సర్పంచ్ దయ్యాల లత వీరమల్లు ఆధ్వర్యంలో**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం పందికుంటపల్లి గ్రామంలో మంగళవారం కురుమపల్లె నుండి పందికుంటపల్లి వరకు గ్రామంలో ఉన్న వీధులను గ్రామ సర్పంచ్ దయ్యాల లత వీరమల్లు ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులచే కురుమ పల్లె నుండి పందికుంటపల్లివరకు ఉన్న వీధులను శుభ్రం చేసి ప్రధాన రోడ్లకు ఇరుపక్కల ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. గతంలో ప్రధాన రహదారికి చెట్ల కొమ్మలు రోడ్డు పైకి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతోపాటు గ్రామంలో ఉన్న డ్రైనేజీలలో ఉన్న చెత్తాచెదారంను తొలగించారు. పందికుంటపల్లి నుండి కురుమపల్లె మీదుగా వరద కాలువ వెంబడి ఉన్న చెట్ల కొమ్మలను సైతం తొలగించారు. కురుమపల్లిలో ప్రధాన రహదారి వెంట చౌరస్తాలో మంచినీటి పైపు పగలడంతో సిబ్బందిచే మరమ్మతులు చేపట్టి పైపులను బిగించారు. చెట్ల కొమ్మలు కొట్టే కార్యక్రమం విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది సహకారంతో నిర్వహించారు. గ్రామంలో ఇటీవల ఎన్నికైన గ్రామ సర్పంచ్ దయ్యాల లత వీరమల్లు గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతూ ప్రజలనుండి మన్ననలు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వార్డు సభ్యులు పాల్గొంటున్నారు.

## ఎన్నికల నియామవాళిపై అభ్యర్థులకు అవగాహన...

**సూర్య జమ్మికుంట**



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీలో పోటీచేస్తున్న అభ్యర్థులకు సాధారణ ఎన్నికలపై అవగాహన కల్పించారు. బుధవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎన్నికల ప్రచారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జితేందర్ రెడ్డి, జిల్లా వ్యయ పరిశీలకులు మనోహర్‌లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. పోటీ చేసే అభ్యర్థులు లక్ష మించి ఖర్చు చేయరాదని, ప్రచారం చేసే అభ్యర్థుల వద్ద 10,000 మించి ఉండరాదని వారు వివరించారు. ఏజెంట్ లపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని వారు కోరారు. పట్టణ సిఐ రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వాహనానికి, సౌండ్ బాక్స్‌లకు, ర్యాలీలకు కావాల్సిన అనుమతుల గురించి పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడి, ఆర్ వో లు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ బాక్స్‌ల స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపాలిటీకి జరుగుతున్న రెండో విడత సాధారణ ఎన్నికల్లో బ్యాలెట్ బాక్స్‌ల భద్రత కోసం హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశారు. 30 వార్డులకు చెందిన బ్యాలెట్ బాక్సులు భద్రపరచడం కోసం అన్ని ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, ఎన్నికల అబ్జర్వర్ మమ్మద్ జలాలుద్దీన్ అక్బర్‌లు సందర్శించి పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌లో ఎలుకలు రాకుండా చెదలు పట్టకుండా కిటికీలకు వెంటిలేటర్లను ప్లైవుడ్ తో సిజ్ చేయించారు. బ్యాలెట్ బాక్స్‌లకు స్టిక్కరింగ్ చేయించారు. ఈ కార్యక్రమశీలో మున్సిపల్ ఏఈ సుధాకర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్, డి. కిరణ్, టిపిఎస్ నాయిని అశ్వినీ గాంధీ, ముంజల శ్రీనివాస్, మోటపోతుల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థి కొమురయ్య సొగని దూకుడు

**- ఏసీ గుర్తుతో ప్రచారంలో ముందంజ**

**సూర్య కరీంనగర్**



10వ డివిజన్ కార్పొరేటర్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొమురయ్య సొగని, ఎయిర్ కండీషనర్ (A/C) ఎన్నికల గుర్తుతో విస్తృత ప్రజాదరణతో ముందుకు సాగుతున్నారు. డివిజన్ అంతటా నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. వివేకానంద విద్యానికేతన్ హై స్కూల్ చైర్మన్‌గా కొనసాగుతున్న కొమురయ్య సొగని, విద్యావేత్తగా, దాతగా సమాజంలో మంచి గుర్తింపు పొందారు. విద్యా రంగంలో ఆయన చేసిన సేవలు, సామాజిక అభివృద్ధికి అందించిన సహకారం ప్రజల్లో ఆయనపై నమ్మకాన్ని పెంచాయి. ఇంటింటి ప్రచారం, ప్రజా సమావేశాలు, స్థానిక కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొంటూ ఆయనకు మద్దతు ప్రకటిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను శ్రద్ధగా వినే విధానం ప్రజలను ఆకర్షిస్తోంది. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన కొమురయ్య సొగని, 10వ డివిజన్‌లో బలమైన నాయకుడిగా ఎదుగుతూ ఎన్నికల పోటీలో స్పష్టమైన ఆధిక్యతను కనబరుస్తున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



## ఘనంగా కొచ్చేగుట్ట మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

**సూర్య గంగాధర**



గంగాధర మండలం లోని కాచిరెడ్డి పల్లె గ్రామం శ్రీ కొచ్చగుట్ట మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా నాగవెల్లి పట్నం వేసి, ఒగ్గు కథ చెప్పారు. ఈ సందర్భంగా బచ్చు దయాకర్ స్వామి వారికి మకరతోరణం, బచ్చు లక్ష్మయ్య శివలింగానికి నాగపడగ బహుకరించారు. సర్పంచ్ కోల మమత శ్రీనివాస్ వారిని సన్మానించారు. ప్రజా ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ సీనియర్ నేత ప్రదీప్ రెడ్డి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగరం లోని 44వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చాడగొండ కవిత - బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో బీజేపీ సీనియర్ నేత ముస్కుల వామన్ ప్రదీప్ రెడ్డి ఆయన సతీమణి మమత రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, కరీంనగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రాజేందర్ రావు, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, ఎంఎల్‌సీ కాంటెస్టెడ్ అభ్యర్థి నరేందర్ రెడ్డి తదితర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, రాజకీయాల్లో పదవులు కంటే ప్రజలకు చేసే సేవే తనకు ముఖ్యమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయాన్ని లక్ష్యంగా పనిచేస్తున్నదని, ఆ విధానాలపై విశ్వాసంతోనే పార్టీలో చేరినట్లు చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన పార్టీగా, పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. 44వ డివిజన్ అభివృద్ధితో పాటు యువత, మహిళలు, మైనార్టీలు, పేద వర్గాల సంక్షేమం కోసం తన శక్తిమేర పనిచేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం, 44వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి చాడగొండ కవిత గారి గెలుపు కోసం తాను, తన కుటుంబ సభ్యులు, అనుచరులు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు.

## క్యాన్సర్‌పై అవగాహనతోనే రక్షణ

**సూర్య కరీంనగర్**




ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ వంశీ చేతన మహిళల్లో పెరుగుతున్న క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్యాన్సర్ ప్రాథమిక లక్షణాలు, స్క్రీనింగ్ పరీక్షల ప్రాముఖ్యత, జీవనశైలి మార్పుల ద్వారా ముప్పు తగ్గించే మార్గాలను వివరించారు. ఐఎంఏ కరీంనగర్ అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ మాట్లాడుతూ క్యాన్సర్‌పై ఉన్న భయాన్ని అవగాహనతో అధిగమించవచ్చని, ప్రారంభ దశలో గుర్తిస్తే నియంత్రించవచ్చని తెలిపారు. కార్యదర్శి డాక్టర్ మహేశ్ బాబు క్యాన్సర్‌పై పోరాటంలో అవగాహనే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డి. వరలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రజని, మహిళా సాధికారత విభాగ ఇన్‌చార్జ్ డాక్టర్ నాజియా రహ్మాన్, హెల్త్ క్లబ్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్ రెడ్డి, ఐఎంఏ ట్రెజరర్ డాక్టర్ నీలిమ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినుల సందేహాలను నిపుణులు నివృత్తి చేశారు.

# ఓటరు నాడి పట్టెదెలా..?

## - రామగుండం బల్దియాలో గందరగోళ పరిస్థితి

## - ప్రధాన ప్రచార ఘట్టం ప్రారంభమైన...- అభ్యర్థులను గుర్తు పట్టక అయోమయంలో ఓటర్లు

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం నగర పాలక సంస్థలో విచిత్ర పరిస్థితి నెలకొంది. మునుపెన్నడూ లేనివిధంగా ఈసారి 60 డివిజన్ లలో పోటీ చేస్తున్న అభ్యర్థులెవరు.. గెలిచేదెవరు.. ప్రత్యర్థులను భయపెడుతున్న ఆ అజ్ఞాత వ్యక్తులెవరు.. అంతా గందరగోళం, అయోమయ పరిస్థితిలో నెలకొన్నాయి. నామినేషన్ల ఉపసంహరణ, బీ ఫామ్ ల దాఖలు అనేక నాటకీయ పరిణామాల మధ్య ముగిసింది. రాష్ట్రమంతటా ఒకలా ఉంటే రామగుండంలో మరోలా ఉంది. నామినేషన్ల ఉపసంహరణ సమయం వరకు ప్రధాన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అభ్యర్థులను అధికారికంగా ప్రకటించకుండా దోబూచులా డింది. దీంతో అనేక గందరగోళ పరిస్థితుల మధ్య మొత్తంగా నామినేషన్ల ఉపసంహరణ ముగియగా, 60 డివిజన్ లలో 315 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. వీరిలో బీఆర్ఎస్ నుంచి 56 మంది, కాంగ్రెస్ నుంచి 60 మంది, బీజేపీ నుంచి 56 మంది, మిగతా స్వతంత్ర అభ్యర్థులు అధిక సంఖ్యలో పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు ఏఐఎఫ్ బి నుంచి సింహం గుర్తుపై పోటీ చేస్తున్నారు. 24వ డివిజన్ నుంచి కాంగ్రెస్ సీనియర్ మాజీ కార్పొరేటర్ కొలిపాక సుజాతకు చివరి నిమిషంలో చుక్కెదురైంది. ఊహించని విధంగా ఆమె బీఫాం కోల్పోయింది. ఐనప్పటికీ స్వతంత్ర అభ్యర్థిగా ఏసీ గుర్తుపై బరిలో నిలిచింది. 21వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఇద్దరికి బీఫాంలు ఇవ్వడంతో రిటర్నింగ్ కార్యాలయంలో కొందరు గుల పరిస్థితి నెలకొంది. దీంతో అధికారులు తలలు పట్టుకునే పరిస్థితి.. చివరకు ఇద్దరి బీఫాంలు స్వీకరిం చారు. కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్ దాతు శ్రీని వాస్ బీఫాం రాకపోవడంతో రెబల్ గా సింహం గుర్తుపై బరిలో ఉన్నారు. మొత్తంగా ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద తప్పడం లేదు. 1వ డివిజన్ నుంచి బీఆర్ఎస్, బిజేపీ అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరి ంచుకోగా కాంగ్రెస్ అభ్యర్థి మడిపెల్లి విజయ మల్లేష్ ఎన్నిక అనివార్యమైంది. సాయంత్రం పరిస్థితి భిన్నంగా మారింది. బీజేపీ అభ్యర్థి రేమా బిశ్వాస్ ను పోలీసులు బెదిరించడంతోపాటు కాంగ్రెస్ అభ్యర్థి అనుచరులు కిడ్నాప్ చేసి బలవంతంగా నామినేషన్ను విత్ డ్రా చేయించారంటూ ఆ పార్టీ నాయకులు రామగుండం సీపీ, డీజీపీ, జిల్లా అదనపు ఎన్నికల అధికారులకు ఫిర్యాదులు చేయడంతో రామగుండంలో బెదిరింపుల సంస్కృతి మళ్లీ పురుడు పోసుకున్నట్లయింది. దీంతో ప్రత్యర్థులు ప్రచారంలో ఒక అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కి వేసే పరిస్థితి నెలకొంది. ఇక బుధవారం నుంచి ప్రధాన ఘట్టం మొదలైంది. ఎన్నికలకు సమయం లేకపోవడంతో ప్రచారంకు ఐదురోజులే ఉండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు డివిజన్ ల బాట పట్టారు. అన్ని పార్టీల నుంచి కొత్త ముఖాలే ఉండటంతో ఓటర్లు వారిని గుర్తుపట్టే పరిస్థితులు లేవు. ఇంతకీ ఏ అభ్యర్థి ఏ డివిజన్ నుంచి పోటీ చేస్తున్నారన్నది స్పష్టత లేకుండా ఉంది. అభ్యర్థులెవరు అన్నది తెలియక డివిజన్ లలో ఆగమాగమయ్యే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం కార్పొరేటర్ గా గెలవాలంటే దాదాపు రూ.20 నుంచి రూ.30లక్షల వరకు ఖర్చు చేసుకోవాల్సి పరిస్థితులు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రధాన పార్టీల నుంచి సీనియర్ ఆశావహులు తప్పుకున్నట్లు తెలుస్తోంది. ఇదే అదునుగా భావించి కార్పొరేటర్ పదవిపై ఆశలు పెట్టుకొన్న కొత్తవారు బరిలోకి దిగారు. ఇక్కడే ఓటర్లకు అభ్యర్థులెవరో తెలియక గందరగోళ పరిస్థితి నెలకొంది. ఇంకా మిగిలిన నాలుగు రోజుల్లో ఈ ప్రచార ఘట్టం ముగియనుండడంతో అభ్యర్థులకు గెలవడం సవాలుగా మారిందనే చెప్పుకోవచ్చు.

# యాదాద్రిని అభివృద్ధి చేశాడు.. ధర్మపురిని మరిచాడు..

## - నరసింహ స్వామికి ఇచ్చిన మాట తప్పిన కేసీఆర్.- మున్సిపాలిటి ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తే అధిక నిధులు

## - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి**



ప్రముఖ పుణ్య క్షేత్రమైన ధర్మపురి శ్రీలక్ష్మి నర్సింహాస్వామి ఆలయ అభివృద్ధికి రూ. 500 కోట్లు ఇస్తానన్న మాట మరిచిన మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ యాదాద్రిని అభివృద్ధి చేశాడని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మున్సిపాల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి పట్టణంలోని 1వ వార్డు, 9వ వార్డులలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2018 ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన కేసీఆర్ ధర్మపురి ఆలయ అభివృద్ధికి రూ. 500కోట్లు విధుల చేస్తానని మాట తప్పరని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. యాదాద్రి ఆలయాన్ని అభివృద్ధి చేసిన కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం ధర్మపురి ఆలయాన్ని మాత్రం మరిచిపోయారని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో గెలిచిన తాను గడిచిన రెండేళ్ల ప్రజా ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజా సంక్షేమానికి పథకాలను ఆమలు చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాల్ ఎన్నికల్లో 15 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గోదావరి పుష్కరాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ధర్మపురి పట్టణాభి వృద్ధికి కృషి చేస్తానని మంత్రి ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే నాలుగు గ్యారంటిలు అమలు చేస్తున్నామని రానున్న రోజుల్లో మిగిలిన రెండు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 10ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఖజానా ఖాళీ కావడంతో రెండు గ్యారంటీల అమలు ఆలస్యం అవుతుందని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మిగిలిన రెండు గ్యారంటిల అమలుకు ఏర్పాట్లు జరుగుతున్నాయ న్నారు. ధర్మపురి పట్టణంలో గడిచిన రెండేళ్లులో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని మంత్రి తెలిపారు. పట్టణంలో 695 మంది కొత్తగా రేషన్ కార్డులు మంజూరి ఇవ్వడం జరిగింది. పట్టణంలోని 154 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేయడం జరిగిదని ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇళ్లకు రూ. 7 కోట్ల 70 లక్షలు చెల్లించామని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 327 మందికి రూ. 93 కోట్ల 75 వేలు అందజేశామని కళ్యాణ లక్ష్మి పథకం ద్వార 206 పేదలకు రూ. 2 కోట్ల 6 లక్షల 23 వేలు అందజేశామని మంత్రి వివరించారు. గృహ జ్యోతి పథకం ద్వార 2,783 మంది లబ్దిదారులకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందజేస్తున్నమని తెలిపారు. పట్టణంలో 542మంది రైతులకు రూ. 4 కోట్ల 2లక్షల 58 వేల రుణ మాఫీ చేశామని అన్నారు. 15 కుల సంఘాలకు కోటి 85 లక్షలతో కమ్యూనిటి హాల్స్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. టీఎఫ్ఐడీసీ, రూరల్ డెవలఫ్మెంట్, స్పెషల్ డెవలఫ్మెంట్ ఫండ్, సీఎస్ఆర్ నిధులతో పట్టణ ప్రజలకు మౌళిక వసతులు కల్పిస్తున్నామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిచించాలని మంత్రి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల జెడ్పిటిసి బాదినేని రాజేందర్, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు అయ్యోరి వేణుగోపాల్, సంగి ఆనంద్, పలు వార్డుల అభ్యర్థులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

## - అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం డివిజన్ల అంతర్గత సమస్యలను పరిష్కరిస్తాం

## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**

ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాల్సిందిగా అభివృద్ధికి సహకరించాల్సిందిగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. 63 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి కర్రె పావని పావనికి మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా డివిజన్లో అభివృద్ధి కుంటుపడ్డదని కర్రె పావనిని గెలిపించి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని ఈ డివిజన్ అభివృద్ధికి తాను కృషి చేస్తానని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆకారపు భాస్కర్ రెడ్డి, అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలి

## - వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్**



గుమ్లాపూర్లో గురువారం జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన, కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి బహిరంగ సభకు హాజరవుతున్నారని తెలిపారు. కరీంనగర్ రూరల్ మండలంలోని 14 గ్రామాలు, కొత్తపల్లి మండలంలోని 6 గ్రామాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు వేలాదిగా గుమ్లాపూర్ చేరుకోవాలని కోరారు. ప్రతి గ్రామం నుంచి సుమారు 700 మందిని తరలించేలా ఏర్పాట్లు చేయాలని, గురువారం మధ్యాహ్నం ఒంటిగంట లోపు వాహనాల ద్వారా సభాస్థలికి చేరుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని రాజేందర్ రావు పేర్కొన్నారు.

# 16వ డివిజన్లో బీఆర్ఎస్ అభ్యర్థికి వినోద్ కుమార్ మద్దతు ప్రచారం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ మల్కాపూర్లో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ బుధవారం బీఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి కాసారపు శ్రీనివాస్కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు, అసమర్థ పాలనపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీల్లో ఒక్కటైనా అమలు కాలేదని విమర్శించారు. మహిళలకు తులం బంగారం హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. అలాగే మాజీ ఎంపీ బండి సంజయ్పై తీవ్ర విమర్శలు చేశారు. ఏడు సంవత్సరాల ఎంపీ పదవీకాలంలో కరీంనగర్ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదన్నారు. తాను, మాజీ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కార్పొరేటర్లతో కలిసి కేంద్రం నుంచి వెయ్యి కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి స్మార్ట్ సిటీ అభివృద్ధి చేశామని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటేనని ప్రజల్లో చర్చ సాగుతోందన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ లైబ్రరీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్, నాయకులు గంగాధర చందు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**- సిరిసిల్ల, వేములవాడ లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను ఎస్పీ మహేష్ బీ గితేతో కలిసి పరిశీలన**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ఈ నెల 11 వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మున్సి పల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో చేస్తున్న ఏర్పాట్లను ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి బుధవారం పరిశీలిం చారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జిల్లా పరిషత్ స్కూల్, వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళా శాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న మున్సిపల్ ఎన్నికల సామగ్రి డిస్ట్రి బ్యూషన్ కేంద్రం కోసం చేసుకున్న ప్లాన్‌ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి పరిశీలించారు. స్కూల్, కళాశాల ఆవరణల్లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పలు సూచనలు చేశారు. అలాగే సిరిసిల్ల, వేములవాడ పట్టణంలోని సీ నారాయణరెడ్డి కళా మందిరాల్లో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రం కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు చేయా ల్సిన ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.కౌంటింగ్ హాల్‌లో భద్రతా ఏర్పాట్లు, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, తాగునీరు, తదితర సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు జరగకు ఒడా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచిం చారు. వాహనాల పార్కింగ్ కోసం చదును చేస్తున్న స్థలాన్ని సందర్శించారు. కళా మందిరం లోపల స్ట్రాంగ్ రూం, ఓట్ల లెక్కింపు కోసం ఎన్ని టేబుల్స్, అధికారులు, పోటీలో ఉన్న అభ్యర్థు లకు కోసం చేస్తున్న ఏర్పాట్లను సందర్శిచారు. వాహనాల పార్కింగ్, క్రమబద్ధమైన రాకపోక లు ఉండేలా ప్రణాళిక సిద్ధం చేయాలని తెలి పారు. మీడియా సెంటర్ ఏర్పాటుపై సూచనలు చేశారు. పరిశీల నలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వ ర్లు, రాధాభాయి, సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, నోడల్ అధికారులు శ్రీనివాసాచారి, ప్రవీణ్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్ ఉన్నారు.

# ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు పోటీల్లో రాణించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లా యంత్రాంగం సమకూరుస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని నిరంతర సాధనతో కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు పోటీల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఇక్కడ విద్యార్థుల జిమ్నాస్టిక్స్ సాధనను, పాఠశాలలో వసతులను, సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా క్రీడా పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ లో యోగ, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, జూడో వంటి క్రీడల కోసం అవసరమైన పరికరాలను సమకూర్చామని, విద్యార్థులు ఈ సదుపాయాలు వినియోగించుకొని క్రీడారంగంలో మరింత రాణించాలని సూచించారు. విద్యార్థుల రోజువారి ప్రాక్టీస్, ఆహార మెనూ తదితర విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల జిమ్నాస్టిక్స్ ప్రదర్శనలను తిలకించి అభినందించారు. కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



# టికెట్ దక్కక కుంగిపోయిన ఉద్యమకారుడు

**- డి. సంపత్ ఆవేదన... కమలం వైపు అడుగులా?**

**సూర్య కరీంనగర్**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముందుండి పోరాడిన కరీంనగర్ పట్టణానికి చెందిన ఉద్యమకారుడు డి. సంపత్ తీవ్ర నిరుత్సాహంలో ఉన్నారు. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశించి చివరకు భంగపడ్డ ఆయన, తన రాజకీయ భవితవ్యంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.ఉద్యమం తొలి దశ నుంచే అప్పటి టీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన డి. సంపత్, పార్టీ కోసం ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేశారు. ఉద్యమకాలంలో కరీంనగర్‌లో పార్టీ తొలి శ్రేణి నాయకుడిగా గుర్తింపు పొందిన ఆయన, అనంతరం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్‌గా విజయం సాధించి ప్రజల్లో మంచి పేరును సంపాదించారు. గతంలో మున్సిపల్ ఎన్నికల్లో కూడా పోటీ చేసి పార్టీ బలోపేతానికి పనిచేశారు. అయితే, ఈసారి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇవ్వకపోవడం ఆయనను తీవ్రంగా కలచివేసిందని సన్నిహితులు చెబుతున్నారు.



ఉద్యమంలో ప్రాణాలు పెట్టి పనిచేసిన కార్యకర్తలకు సరైన గుర్తింపు, గౌరవం దక్కడం లేదన్న భావనతో డి. సంపత్ తీవ్ర మానసిక వేదనకు లోనయ్యారని తెలుస్తోంది. టికెట్ నిరాకరణను వ్యక్తిగత పరాజయంగా కాకుండా, ఉద్యమకారుల పట్ల పార్టీ అవలంబిస్తున్న నిర్లక్ష్యంగా ఆయన భావిస్తున్నట్లు సమాచారం. ఈ నిరాశలోనే తనతో పాటు ఉద్యమాల్లో పనిచేసి ప్రస్తుతం పక్కనపెట్టబడిన పలువురు కార్యకర్తలు, నాయకులతో కలిసి కొత్త రాజకీయ దిశ వైపు అడుగులు వేయాలన్న ఆలోచనలో ఉన్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఉద్యమకారులను విస్మరించడం కొనసాగితే టీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించక తప్పదని డి. సంపత్ ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. కమలం పార్టీ వైపు ఆయన చూపు మరలుతుందా అనే ప్రశ్న ఎదురవుతుంది..

# ఇంకుడు గుంతల పనులను ప్రారంభించిన సర్పంచ్ శైలజ..

**సూర్య రామడుగు**

రామడుగు మండలంలోని షానగర్ గ్రామంలో గల రాజరాజేశ్వరిస్వామి ఆంజనేయ స్వామి దేవాలయాలలో ఇంకుడు గుంతల నిర్మాణ పనులను సర్పంచ్ గునుకొండ శైలజ మండల ఏపీవో రాధ తోకలసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గునుకొండ శైలజ మాట్లాడుతూవ్యక్తిగత నిర్మాణం పబ్లిక్ నిర్మాణాల్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్ కుమార్ఉప సర్పంచ్ చిరుత అంజయ్య పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ దేవాలయ కమిటీ చైర్మన్ ఎడ్ల మోహన్ సభ్యులు వరాల లక్ష్మి, పెంటి శంకర్ సైతీన్ల తిరుపతి, కొత్త అనిల్ కొత్త శ్రీనివాస్, శెట్టి మహేందర్, పూజారి రాజశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ కరుణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# "ఎల్లమ్మ గుడి"నిర్మాణానికి "ఆదర్శ మోటార్స్"లక్ష విరాళం".

**- సర్పంచ్ ఎండి మోయిజ్ సహకారంతో...**

**సూర్య రామడుగు**



రామడుగు గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న రేణుకా ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి కరీంనగర్ పట్టణంలోని ఆదర్శం మోటార్స్ సంస్థ ఎండి బూరుగు సత్యనారాయ గౌడ్ లక్ష రూపాయల విరాళాన్ని గ్రామ సర్పంచ్ ఎండి మోయిజ్ సహకారంతో అందించారు. సర్పంచ్ ఎండి మోయిజ్ ప్రత్యేకమైన చొరవ తీసుకుని ఆదర్శ సంస్థ ఎండితో మాట్లాడారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ తల్లి గుడి వద్ద సర్పంచి మోయిజ్ కు శాలువా కప్పిఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గోనేపెల్లి రాజయ్య గౌడ్ అనుపురం తిరుపతి గౌడ్ అనుపురం రాజయ్య గౌడ్ పూరేళ్ళా తిరుపతి గౌడ్ పూరేళ్ళా మనోజ్ గౌడ్ గోనేపెల్లి లాచయ్య గౌడ్ (మాజీ వ్యవసాయ డైరెక్టర్) గోనేపెల్లి దినేష్ గౌడ్, అనుపురం పరుశురాం గౌడ్ అనుపునురం శ్రీనివాస్ సభ్యులు పాల్గొన్నారు.

# వృద్ధ దంపతుల కుటుంబాన్ని పరామర్శించిన గుజ్జుల రామకృష్ణారెడ్డి.

**సూర్య రామడుగు**



రామడుగు మండలం కోరుటపల్లి గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు మేకల సురేందర్ రెడ్డి మణెమ్మ గత క్రితం అకాల అకాలంగా మృతి చెందారు. కాగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి బుధవారం వృద్ధ దంపతుల కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వృద్ధ దంపతుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి మేకల రామ్మోహన్ రెడ్డి బిజెపి మాజీ మండల అధ్యక్షుడు ప్రకాశ్ రెడ్డి కరీంనగర్ మున్సిపల్ మాజీ కార్పొరేటర్ నేలకొండ నారాయణరావు బీజేవైఎంమాజీ జిల్లా అధ్యక్షులు గంటల రమణారెడ్డి బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కట్ట రవీందర్ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జిట్టవేణి అంజిబాబు మాజీ మండల అధ్యక్షులు ఎడవల్లి లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పరామర్శించినారు.

# క్రీడల వల్ల స్నేహభావం పెంపొందుతుంది.

**- సర్పంచులు ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి గుమ్మడి మల్లేశం.**

**సూర్య రామడుగు**



క్రీడల వల్ల స్నేహభావంతో పాటు మానసిక శారీరకంగా తోడ్పడతాయని గోపాలరావుపేట సర్పంచ్ ఎడవల్లి వనజ నరేందర్ రెడ్డిలు అన్నారు. బుధవారం క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫైనల్ పోటీల్లో విన్నర్ గా రామడుగు రన్నర్ గా గుండి టీములు గెలుపొందారు. గెలుపొందిన క్రీడాకారుల జట్లకు గోపాలరావుపేట సర్పంచ్ ఎడవల్లి వనజ నరేందర్ రెడ్డి ఉప సర్పంచ్ బుర్ర నరేష్ చేతుల మీదుగా నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను అందించి అభినందించారు.. ఈ టోర్నమెంట్ కు గ్రౌండ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ర అశోక్ రెడ్డి సహకరించారు. ఈ టీములకు స్పాన్సర్లుగాపిండి రాజిరెడ్డి పిండి సత్యనారాయణ రెడ్డి, మోర భద్రేశం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గుండి గ్రామ సర్పంచ్ గుమ్మడి మల్లేశం ఉప సర్పంచ్ ఫిరోజ్ ఆర్గనైజర్స్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# నూతన సి.సి రోడ్డు పనులకు ప్రారంభోత్సవం

**సూర్య గన్నేరువరం**

మాదాపూర్ గ్రామంలోని పేరోజీపల్లి వద్ద 20లక్షలతో సి.సి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ మాధరి శ్రీనివాస్ ప్రారంభించారు.ముఖ్య అతిథిగా కొమ్మెర రవీందర్ రెడ్డి, కటకం తిరుపతి, ఉప సర్పంచ్ కళ్లెం అనిత – మల్లారెడ్డి, వార్డు సభ్యులు మాడుగుల కరుణాకర్ రెడ్డి, గోవిందు సంతు, కత్తి శ్రీనివాస్, భూపెల్లి రమేష్, గ్రామ ప్రజలు గొడుగు స్వామి రాజు రాములు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు సేవలో ఉన్నాను ప్రజాసేవకు అవకాశం ఇవ్వండి

### - 13 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎగిత సుజాత-అశోక్

**సూర్య జమ్మికుంట**



18 ఏళ్ళుగా రైతుల సేవ చేసావని ఇప్పుడు ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వాలని జమ్మికుంట మున్సిపాలిటీలోని 13వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎగిత సుజాత అశోక్ లు విజ్ఞప్తి చేశారు సొసైటీ డైరెక్టర్ గా 18 సంవత్సరాలు అబాది జమ్మికుంట రైతుల కోసం సేవ చేశానని పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వ సహాయం అందించడానికి తన శక్తి మేరకు పనిచేశాన ని తెలిపారు రైతులకు రుణాలు అందించడంలో యూరియా అందించడంలో ముందు వరుసలో ఉన్నానని తెలిపారు ప్రస్తుతం ప్రజాసేవకు అవకాశం వచ్చిందని13 వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా తన భార్య సుజాత పోటీ చేస్తుందని అవకాశం ఇవ్వాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ఇందిరమ్మ గృహాలు పెన్షన్లు నూతన రేషన్ కార్డులతో పాటు అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో నిజాయితీతో పని చేస్తానని తెలిపారు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలలో తోడు నీడగా ఉంటానని తమకు ఒకసారి అవకాశం ఇవ్వాలని 13వ వార్డు ప్రజలకు ఎగిత సుజాత అశోకులు విజ్ఞప్తి చేశారు.

# అవకాశం ఇవ్వండి సేవకునిగా ఉంటా..

### - 21 వార్డు బీజేపీ అభ్యర్థి నీల కుమార్

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని 21 వార్డులో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఒకసారి అవకాశం ఇస్తే ప్రజలకు సేవకుని గా ఉంటానని నీల కుమార్ విజ్ఞప్తి చేశారు కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో స్థానికంగా కేంద్రమంత్రి బండి సంజయ్ నేతృత్వంలో తాము పనిచేసి వార్డు అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని నీల కుమార్ తెలిపారు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని బండి సంజయ్ సహకారంతో 21 వార్డును అన్ని విధాలా ముందు వరుసలో ఉంచుతా నని తెలిపారు అందరికీ అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా నిజాయితీతో సేవలంది స్తానని ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ అందించడంలో సేవకునిగా పనిచేస్తానని నీల కుమార్ తెలిపారు ఒకసారి అవకాశం ఇస్తే 21 వార్డు ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ 24 గంటలు అందుబాటులో ఉంటానని బిజెపి పార్టీ నుండి తనను ఆదరించాలని నీల కుమార్ 21 వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి చేసి చూపిస్తాం అవకాశం ఇవ్వండి...

### - రెండో వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి పోల్నేని శిల్పా -వేణు రావు

**సూర్య జమ్మికుంట**



ధర్మారం పరిధిలోని రెండో వార్డు కౌన్సిలర్గా బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న పోల్నేని శిల్ప వేణుగోపాల రావు వార్డు ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారు గతంలో గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలలో ధర్మా రం గ్రామంలో ముందుండి పనిచేసిన వేణుగోపాలరావు శిల్ప దంపతులకు మొదటిసారి అవకాశం రావడంతో ప్రజలకు నేరుగా సేవ చేయడానికి బి ఆర్ ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నారు వార్డులో ఉన్న సమస్యలపై తమకు సంపూర్ణ అవగాహన ఉన్నదని పరిష్కారం కోసం నీతి నిజాయితీతో పని చేస్తామని తెలిపారు అందరికీ అందుబాటులో ఉంటూ బి ఆర్ ఎస్ అధినేత కేసిఆర్ స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమం కోసం తమ గళం వినిపిస్తామని తెలిపారు ప్రభుత్వం అందించే అన్ని పథకాలను పేద ప్రజలకు ఇప్పించడంలో శక్తి వంచన లేకుండా పనిచేస్తామని అన్నారు గతంలో లేనివిధంగా రెండో వార్డు అభివృద్ధి చేసి చూపిస్తామని తమకు అవకాశం ఇచ్చి ఆదరించాలని వార్డు ప్రజలకు పోల్నేని శిల్ప వేణు రావులు విజ్ఞప్తి చేశారు.

# 26 వార్డులో మరింత అభివృద్ధి చేస్తా..

### - కాంగ్రెస్ అభ్యర్థి దిడ్డి కోమల

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో 26 వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దిడ్డి కోమల కుమారుడు దిడ్డి రాము రెండు దశాబ్దాలుగా ప్రజాసేవలో కొనసాగుతున్నారు గతంలో స్థానికంగా కౌన్సిలర్ గా పని చేసిన దిడ్డి రాము ఈ ప్రాంత ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకున్నాడు ప్రభుత్వాలు అందించే అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను వార్డు ప్రజలందరికీ నిజాయితీ గా అందించాడు ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యునిగా పనిచేసి వార్డు ప్రజల గుండెల్లో నిలిచిపోయాడు అర్హులైన వారికీ ఇందిరమ్మ గృహాలు నూతన రేషన్ కార్డులు పెన్షన్లు ఇప్పించి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో తోడు నీడగా ఉంటూ నిస్వార్థంగా ప్రజాసేవ కొనసాగిస్తున్నాడు ప్రస్తుతం 26 వార్డు మహిళా రిజర్వేషన్ కావడంతో తన తల్లి దిడ్డి కోమలను కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టి ప్రజాసేవకు పునరం కితం కావడానికి ప్రజల ముందుకు వస్తున్నాడు గతంలో చేసిన విధంగానే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వార్డు ప్రజలందరికీ అమలు అయ్యేలా పనిచేస్తానని తెలిపారు ఇంటింటికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాన్ని అందిస్తానని మరో మారు తమను ఆదరించాలని దిడ్డి కోమల వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# అభివృద్ధి చేసాం ఆదరించండి.....

### - ఒకటో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బొంగోని- సంగీత వీరన్న

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఒకటో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొంగోని సంగీ త వీరన్న రెండు దశాబ్దాలుగా ప్రజాసేవలో కొనసాగు తున్నారు గతంలో బొంగోని సంగీత వీరన్న ఎంపిటిసి సభ్యురాలుగా ధర్మారం గ్రామ ప్రజలకు విశేషమైన సేవలు అందించారు ధర్మారం జమ్మికుంట మున్సిపాలి టీలో కలిసిన అనంతరం ధర్మారం 1 వార్డు కౌన్సిలర్ గా బొంగోని వీరన్న ప్రజా సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా పనిచేసి వార్డు ప్రజల గుండెల్లో నిలిచిపోయా డు వార్డులో సిసి రోడ్లు డ్రైనేజీలో వీధి దీపాలు ఏర్పాటు చేశారు అర్హులైన వారికీ ఇందిరమ్మ గృహాలు నూతన రేషన్ కార్డులు పెన్షన్లు ఇప్పించి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో తోడు నీడగా ఉంటూ నిస్వార్థంగా ప్రజా సేవ కొనసాగిస్తున్నాడు ప్రస్తుతం బొంగోని సంగీత ఒకటో వార్డు కౌన్సిలర్గా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న నేపథ్యంలో. గతంలో చేసిన విధంగానే రాష్ట్రం లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకా లన్నీ అర్హులైన వార్డు ప్రజలందరికీ చేరవేస్తానని తెలి పారు ఇంటింటికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాన్ని అంది స్తానని మరో మారు తమను ఆదరించా లని బొంగోని సంగీత వీరన్న లు వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# 9 వార్డు ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వండి

### - బీజేపీ అభ్యర్థి పొనగంటి రవికుమార్ ( పీజేఆర్ )

**సూర్య జమ్మికుంట**



మోత్కులగూడెం పరిధిలోని 9వ వార్డులో తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బిజెపి అభ్యర్థి పొనగంటి రవికుమార్ తెలిపారు గతంలో గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానని 9వ వార్డు ప్రజల అవకాశమిస్తే వార్డు ను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని రవికుమార్ తెలిపారు ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో పనిచేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వార్డులో అమలుపరుస్తానని రైతులకు అండగా ఉంటారని రవికుమార్ తెలిపారు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిం చడం కోసం చిత్తశుద్ధితో నిజాయి తీతో పని చేస్తానని తెలిపారు గత ఐదేళ్లుగా వార్డులో సమస్యల పరి ష్కారం కోసం తన శక్తి మేరకు పని చేశానని ఒకసారి తనకు అవకాశం ఇవ్వాలని ప్రజలకు సేవకునిగా పనిచేసి గుర్తింపు పొందుతానని తెలిపారు.

### 20వ డివిజన్‌లో జాడి బాలారెడ్డి

# ఎన్నికల ప్రచారం ఘనంగా ప్రారంభం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పట్టణంలోని రేకుర్తి 20వ డివిజన్ బీజేపీ అభ్యర్థి జాడి బాలారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. రేకుర్తి లక్ష్మీనరసింహస్వామి ఆలయం, పద్మనాభ స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రచార రథానికి కొబ్బరికాయ కొట్టి ప్రచారాన్ని ప్రారంభించారు. సుమా రు 200 మంది కార్యకర్తలు, కాలనీవాసుల సమక్షంలో ప్రచారం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా జాడి బాలారెడ్డి ప్రతి గడపగడపకు వెళ్లి ఆడబిడ్డలకు బొట్టు పెడుతూ తన మేనిఫెస్టో పత్రాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. తనను గెలిపిస్తే 20వ డివిజన్‌లోని ప్రతి ఇంటి ఆడబిడ్డకు వివాహ సమయంలో రూ.5,016 నగదు కానుకగా అందజేస్తానని హామీ ఇచ్చారు. ఒక్కసారి అవకాశం ఇస్తే డివిజన్‌ను అభివృద్ధి చేసి చూపిస్తానని పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా కాలనీవాసులు డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ స్తంభాల సమస్యలను అభ్యర్థి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా స్వామి కాలనీలో మంచినీటి సదుపాయం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేయగా, ఆ సమస్యలను పరిష్కరిస్తానని జాడి బాలారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ ఇన్‌చార్జ్ సందీప్ యాదవ్, డివిజన్ కన్వీనర్ గోదారి నరేష్, పశ్చిమ జోన్ మాజీ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, కో-కన్వీనర్ యస్వాడ రాహుల్, అన్నాజీ వినీత్, బూత్ అధ్యక్షులు ముదిమడుగుల లక్ష్మీరాజం, చరణ్ ప్రకాష్, ప్రవీణ్, మల్లికార్జున్, కొత్తపల్లి శంకర్, కుల సంఘ నాయకులు గోదరి బాలకిషన్, బండారి లక్ష్మణ్, దుర్గం ప్రభాకర్, జాడి ఎల్లయ్య, బండారి గోపి, కామెర సంపత్, దేవజు రవీందర్, ప్రభాకర్, భాస్కరాచారి, పాలోజు భూమయ్య, ఐలయ్య, నరేష్, నర్సయ్యతో పాటు వివిధ కాలనీలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కమాన్‌పూర్‌లో చంద్రమౌళీశ్వర ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం

**-ఆలయ పరిసరాల సుందరీకరణకు రూ.4 లక్షల వ్యయ అంచనా-నందీశ్వర విగ్రహం వద్ద మరమ్మత్తులు,రఫ్ టైల్స్ ఏర్పాటు**

**-భక్తుల సౌకర్యార్థం నూతన పనుల ప్రణాళిక -ఆలయ అభివృద్ధికి దాతల సహకారం కోరుతున్న నిర్వాహకులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్‌పూర్ గ్రామంలో ఉన్న చంద్రమౌళీశ్వర ఆలయాన్ని మరింత సుందరంగా, భక్తులకు అనుకూలంగా తీర్చిదిద్దే దిశగా పలు అభివృద్ధి పనులు ప్రణాళికాబద్ధంగా చేపట్టనున్నారు. ఆలయ ప్రాంగణంలో నందీశ్వర విగ్రహం సమీపంలో నీరు ఉరుస్తుంది. ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అవసరమైన మరమ్మత్తులు చేయాల్సి ఉంది.అలాగే ఆలయం చుట్టూ లోపల రఫ్ టైల్స్ ఏర్పాటు చెయ్యడం, ప్రవేశ ద్వారం వద్ద ప్రధాన గేటు,గర్భగుడి వద్ద చిన్న గేటు ఏర్పాటు చేయడం, ఇదే సమయంలో కౌంపౌండ్ వాల్‌కు ప్లాస్టింగ్ చేయడం, భక్తులు



కొబ్బరికాయలు కొట్టేందుకు ప్రత్యేకంగా నూతన స్టాండ్ ఏర్పాటు చేయడం, వర్షాకాలంలో నీరు నిల్వ కావడం వల్ల కలుగుతున్న ఇబ్బందులను తొలగించేలా మరమ్మత్తులు చేపట్టాల్సి ఉంది. ఈ అన్ని పనులకు కలిపి సుమారు రూ.4 లక్షల వరకు ఖర్చు అవుతుందని ఆలయ నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు భక్తుల సహకారంతోనే సాధ్యమవుతాయని ఆలయ కమిటీ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. కావున ఆలయ అభివృద్ధికి చేయూత అందించదలచిన దాతలు ముందుకు రావాలని కోరుతున్నారు. సహాయం చేయదలచిన వారు ఆర్యవైశ్య సంఘం మండల( అధ్యక్షుడు) (తాటిపెల్లి శ్రీనివాస్) సంప్రదించాల్సిన నెంబర్లు (9849368730) లేదా (క్యాషియర్) మరాల రాజన్న -- 8897733030 నంబర్లలో సంప్రదించి తమ వంతు సహకారం అందించవచ్చు.భక్తుల సహకారంతో చంద్రమౌళీశ్వర ఆలయం మరింత వైభవంగా వెలుగొందుతుందన్న విశ్వాసాన్ని ఆలయ నిర్వాహకులు వ్యక్తం చేస్తున్నారు.

# అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయండి

**- సంక్షేమ పథకాలే మా అభ్యర్థులను గెలిపిస్తాయి - బిఆర్ఎస్ హయాంలో అరాచక పాలన సాగింది**

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలన్నా, వార్డులు ప్రగతి పథంలో నడవాలన్నా మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని 3వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాముని వనిత నలినీకాంత్ ఎన్నికల కార్యాలయాన్ని వారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,



500లకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి హామీలను అమలు చేశామని గుర్తుచేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందజేశామని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పూర్తి పారదర్శకతను పాటిస్తున్నామని చెప్పారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అరాచక పాలన సాగిందని, ప్రతిపక్ష పార్టీలను కనీసం ప్రచారం కూడా చేసుకోనివ్వకుండా అణచివేశారని వారు విమర్శించారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. 3వ వార్డు అభ్యర్థి కాముని వనిత నలినీకాంత్ ను గెలిపిస్తే, వార్డు అభివృద్ధికి ప్రభుత్వం తరపున ప్రత్యేక నిధులు మంజూరు చేయించి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్ ,మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వేలుమల స్వరూపా తిరుపతిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం నరసయ్య, వెలుమల తిరుపతిరెడ్డి, బైరినేని రాము, తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు జలగం టోనీ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠధామానికి మహర్దశ

**- శ్మశాన వాటికను చదును చేయించి సౌకర్యాలు కల్పించిన సర్పంచ్**

**సూర్య, వీణవంక**



గతంలో ఎవరూ పట్టించుకోని సమస్యను పరిష్కరించి, మానవత్వాన్ని చాటుకున్నారు గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన మధుకర్ రెడ్డి. గ్రామంలోని వైకుంఠధామం (శ్మశాన వాటిక) పిచ్చిమొక్కలతో నిండిపోయి, కనీస సౌకర్యాలు లేక దయనీయ స్థితిలో ఉండేది. రాత్రి వేళల్లో అటువైపు వెళ్లాలన్నా, దహన సంస్కారాలు నిర్వహించాలన్నా గ్రామస్తులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యేవారు. ?ఈ సమస్యపై గతంలో అధికారులకు విన్నవించినా ఎటువంటి ఫలితం లేకపోవడంతో, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సరోజన మధుకర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ప్రజల ఇబ్బందులను గమనించి, వైకుంఠధామాన్ని పూర్తిగా చదును చేయించి, ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు.

**- సర్పంచ్ మాటల్లో...**

"గతంలో వైకుంఠధామం పరిస్థితి చూసి ప్రజలు అటువైపు వెళ్లడానికి భయపడేవారు. ప్రజల సౌకర్యం కోసం, ఆ భయాన్ని పోగొట్టడం కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. గ్రామ అభివృద్ధిలో ప్రజల క్షేమమే మాకు ముఖ్యం." సర్పంచ్ చూపిన ఈ చొరవపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్మశాన వాటికను ఒక పద్ధతి ప్రకారం తీర్చిదిద్దడం పట్ల అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## పంచాయితీ కార్యదర్శి సస్పెన్షన్

**సూర్య ధర్మారం**

విధుల్లో నిర్లక్ష్యం చేసిన పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్.గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం, విధుల్లో నిర్లక్ష్యం చేసిన ధర్మారం గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. రవిని సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్‌కు ధర్మారం ఎంపిడిఓ ఇచ్చిన నివేదిక ఆధారంగా ధర్మారం గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.రవి 2025-2026 ఆర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయతీ ఇంటి పన్ను వసూళ్లలో 5,44,928/- రూపాయలకు కేవలం 63332/- రూపాయలు మాత్రమే వసూలు చేసి గ్రామ పంచాయతీ సాధారణ నిధికి జమ చేయకుండా నిధుల దుర్వినియోగం చేశారు. ఈ నివేదిక పైన జిల్లా కలెక్టర్ అందుబాటులో ఉన్న సాక్ష్యాధారాలను పరిగణనలోకి తీసుకొని క్రమశిక్షణ చర్యలో భాగంగా తక్షణమే గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.రవిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## బీసీ స్వతంత్ర అభ్యర్థులను గెలిపించాలి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలకు ప్రధాన పార్టీలు మొండిచేయి చూపించాయని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆరోపించారు. నికరంగా పనిచేసిన కేడర్‌ను పక్కన పెట్టి, డబ్బు బలమున్న వారికే పార్టీల టికెట్లు ఇస్తున్నారని విమర్శించారు. సామాన్య కార్యకర్తలు నిర్లక్ష్యానికి గురవుతున్నారని, ప్రజాస్వామ్యం ధనప్రభావానికి లోనవుతోందన్నారు.అయినా వెనకడుగు వేయకుండా బీసీ స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలిచారని పేర్కొన్న ఆయన, ధనబలానికి కాదు ప్రజా సేవకు విలువిచ్చే అభ్యర్థులను కరీంనగర్ ప్రజలు ఓటుతో గెలిపించాలని పిలుపునిచ్చారు.



## ఆర్థిక సహాయం

**సూర్య తిమ్మాపూర్**

మహాత్మనగర్ గ్రామపంచాయతీ సపాయి కార్మికురాలు ఐన కాసిపాక వజ్రమ్మ భర్త ఐన కాసిపాక వెంకటి ఇటీవల మరణించగా బుధవారం సర్పంచ్, పాలకవర్గం వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది అలాగే వెంకటి ఉమ్మడి గ్రామపంచాయతీ లో సపాయి కార్మికుడిగా చేసిన సేవలను ఎప్పటికి మర్చిపోలేనివని గుర్తు చేసుకోవడం జరిగింది అలాగే గ్రామ పంచాయితీ తరుపున 10,000/-ఆర్థిక సహాయం చేయండి జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ , ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు గ్రామపంచాయతీ సెక్రటరీ ,సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి భవిష్యత్తుకు పదో తరగతి పునాది

**- విద్యార్థినులతో ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**సూర్య, తిమ్మాపూర్**

పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. బుధవారం మార్నింగ్ వాక్ కు వెళ్లి తిరిగి వస్తున్నప్పుడు ఎల్ఎండీ కాలనీలో జడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో విద్యార్థినులతో ముచ్చటించారు. పరీక్ష రాసేందుకు ప్రశాంతంగా వెళ్లాలని, ఆందోళన, ఒత్తిడులకు గురికావద్దన్నారు. కష్టపడి చదివే విద్యార్థులు పరీక్షలను ఇష్టంగా రాస్తారన్నారు. ఇప్పటికైనా పరీక్షలకు సిద్ధమయ్యేందుకు పట్టుదలతో చదవాలని ఆయన సూచించారు.పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.చదువుల్లో రాణిస్తూ భవిష్యత్తుల్లో మంచి ఉద్యోగాలు సాధించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు.

## పలువురికి సన్మానం

**సూర్య గన్నేరువరం**



నూతనంగా ఎనకైనా గోపాల్పూర్ సర్పంచి ఆకుల కవితకి కాసింపేట్ సర్పంచ్ కర్ణ చంద్రన్నకి ఉప సర్పంచ్ ఐలయ్యకు బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ సన్మానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## వైష్ణవి నాగరాజుల ఇంటింటా ప్రచారం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పదవ వార్డు చిన్న బోనాలలో బోల్గాం వైష్ణవి నాగరాజులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిం చారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల పదవ వార్డులో బోల్గాం వైష్ణవి నాగరాజు వారి అనుచరులతో భారీ సంఖ్యలో గడపగడపకు వెళ్లి తమకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.వారు మాట్లాడు తూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తామని,వార్డు ప్రజలందరికీ నిత్యం అందుబాటు లో ఉంటూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

## ప్రారంభమైన చీఫ్ మినిస్టర్ కప్ పోటీలు .

**సూర్య ఓదెల**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి చీఫ్ మినిస్టర్ కప్ పోటీలు రెండో ఎడిషన్ ఓదెల మండలంలోని కనగర్తి ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా తాసిల్దార్ ధీరజ్ కుమార్, ఎంపీడీవో అనిల్ రెడ్డి, ఎంఈఓ రమేష్ , ఎస్సై రమేష్ పాల్గొనడం జరిగింది క్లస్టర్ హెచ్ఎం పద్మ , స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్ ,వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు. పోటీలకు అధ్యక్షత వహిస్తున్న ఎంపీడీవో అనిల్ రెడ్డి కబడ్డీ పోటీలను టాస్ వేసి ప్రారంభించడం ప్రారంభించారు. ఓదెల తాసిల్దార్ ధీరజ్ కుమార్ మాట్లాడుతూ ఆటల యొక్క ప్రాధాన్యతను తెలిపారు. ఎస్సై రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు సీఎం కప్ పోటీలు ఎంతో ఉపయోగపడతాయని, పల్లెలో ఉండే నాణ్యమైన క్రీడాకారులను వెలుగు లోకి తీసుకు రావచ్చని తెలిపారు. విద్యాశాఖ అధికారి వై రమేష్ మాట్లాడుతూ ఆటలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. పోటీలలో పిటి ,పిడిలు హరికృష్ణ, సదానందం, రాజేందర్ రెడ్డి, సరూప ,కుమారస్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 5 ఫిబ్రవరి 2026

# రీసెర్చ్ సూపర్వైజర్ గా రాయికల్ వాసి.

## - పీహెచ్డీ గైడ్ షిప్ పొందిన డాక్టర్ పడాల తిరుపతి

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణానికి చెందిన డాక్టర్ పడాల తిరుపతి మొట్ట మొదటిసారిగా రీసెర్చ్ సూపర్వైజర్ గా పీహెచ్డీ చేసే విద్యార్థులకి పర్యవేక్షకుడిగా శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ చేతుల మీదుగా అధీకృత ధ్రువ పత్రం అందుకున్నారు. డాక్టర్ పడాల తిరుపతి శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలో పీహెచ్డీ చేసే విద్యార్థులకు పర్యవేక్షకునిగా ఉంటూ, పరిశోధనలు కొనసాగిస్తారని, యుజిసి నియమ నిబంధనల మేరకు శాతవాహన విశ్వవిద్యాలయ సంచాలకుల వారి ఆదేశానుసారం పీహెచ్డీ లో ప్రవేశాలు పొందిన విద్యార్థులు ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో పరిశోధన కేంద్రంలో విద్యార్థులు పరిశోధనలు కొనసాగిస్తారని,నాణ్యమైన,సమాజ హితమైన, పర్యావరణహితమైన,ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో నవ కల్పనలతో కూడిన నూతన



సాంకేతిక పరిజ్ఞానంతో పరిశోధనలు కొనసాగించి, శాతవాహన విశ్వవిద్యాలయ పేరు ప్రఖ్యాతులు నిలబెట్టాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ తిరుక్కోవల శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ పడాల తిరుపతి ఇప్పటికే అనేక పుస్తకాల రచయితగా, పరిశోధన పత్రాల సమర్పణలో, వివిధ జాతీయ అంతర్జాతీయ జర్నలిస్టులో పరిశోధన పత్రాలు ప్రచురించారని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తెలుగు అకాడమీల్లో కూడా ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాల పుస్తకాలలో రచయితగా ఉన్నారని,వృక్షశాస్త్ర విభాగ కీర్తిని ఇనుమడింప జేస్తారని అభిలాషించారు. పీహెచ్డీ సూపర్వైజర్ గా నియామకం కావడం పట్ల రాయికల్ మండల మిత్రులు పారిపెల్లి శ్రవణ్ కుమార్,సుధాకర్, తీగుల్లా రామిరెడ్డి,బాల శ్రీనివాస్,వడ్లకొండ సుదర్శన్, సామల ఆనందరాజు,పల్లికొండ గంగాధర్,గరిపెల్లి శ్రీనివాస్,కడకుంట్ల జగదీశ్వర్, భోగ రాము,రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, ఉపాధ్యాయులు గాజంగి రాజేశం,పొన్నం రమేష్, ఎద్దండి రమేష్, కొల్లూరి రాజేందర్, వేల్పుల గంగరాజశీ, పుర్రె శ్రీనివాస్, కుంభాల శ్రీనివాస్, కన్నవేణి మల్లారెడ్డి,గుట్ట సత్యనారాయణ, దాసరి రామస్వామి, కృష్ణ హరి, నరహరి మొదలైన ఉపాధ్యాయులు రాయికల్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశవ్యాప్తంగా ఈ నెల 12వ తేదీన నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు. ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో ఆఫీస్ బాయ్స్, ఓసీపీ-2 ప్రాజెక్ట్ లోని సి-గ్రూప్ లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం-2025 విబిజి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర



నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మిక, ప్రజా, రైతు ,వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని కోరుతూ 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికులను నిరాయుధలను చేసి పెట్టుబడుదారులు పారిశ్రామికవేత్తలు కార్పొరేటర్లకు అనుగుణంగా మార్పులు తీసుకొచ్చారని అన్నారు. వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకువస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మిక వర్గం ప్రతిఘటనకు పూనుకోవాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమ్మె ప్రచార కార్యక్రమంలో ఐఎఫ్టీయూ నాయకులు మోహన్, రాకేష్, సురేష్, రాజు, నాగరాజు, ఓదెలు, శ్రీనివాస్, రాజయ్య, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# కేపీసీఎల్ ఉన్నతాధికారులతో సింగరేణి కోల్ మూమెంట్ ఈడి భేటీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్) మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బదావత్ వెంకన్న జాదవ్, బెంగళూరులో కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (కేపీసీఎల్) ఉన్నతాధికారులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కర్ణాటక ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి, కేపీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్తా, డైరెక్టర్ (ఫైనాన్స్) కె. నాగరాజు, డైరెక్టర్ (టెక్నికల్) గంగాధర్ పాల్గొని మాట్లాడారు. బళ్లారి, యెర్మరస్, రాయచూర్ థర్మల్ పవర్ ప్లాంట్లకు సంబంధించిన 10 ఎంఎటిపిఎ దీర్ఘకాలిక ఇంధన సర్దుబాటు చార్జీలు (ఎఫ్ఎస్ఏ)పై విస్తృతంగా చర్చించారు. ఆగస్టు-2026 తర్వాత కూడా సింగరేణితో ఫ్యూయల్ సప్లై అగ్రిమెంట్ కొనసాగించాలని కేపీసీఎల్ ఆసక్తి వ్యక్తం చేసింది. సింగరేణి సంస్థ నుండి జి-5 నుంచి జి-11 గ్రేడ్ల నాణ్యమైన బొగ్గు నిరంతర సరఫరా, ఏంసిఎల్ ల్యాండెడ్ ఖర్చుకు సరిపోయే ధరల విధానం అమలు చేయాలని సూచించారు. అలాగే సుమారు రూ.380 కోట్ల బొగ్గు బిల్లుల బకాయిలను త్వరలోనే క్లియర్ చేయనున్నట్లు కేపీసీఎల్ అధికారులు హామీ ఇచ్చారు. పరస్పర అవగాహనతో నాణ్యమైన బొగ్గు సరఫరా, ధరల సమంజసీకరణ మరియు దీర్ఘకాలిక ఒప్పందం కొనసాగింపుపై సమావేశం సానుకూలంగా ముగిసింది. కేపీసీఎల్, సింగరేణి సంస్థ మధ్య ఉన్న దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామ్యం భవిష్యత్తులో మరింత బలపడనుందని స్పష్టం చేశారు.






# బిఆర్ఎస్ హయాంలోనే సిరిసిల్ల అభివృద్ధి...

## - ఎమ్మెల్సీ ఎలగందుల రమణ

**సూర్య సిరిసిల్ల టౌన్**

సాధించుకున్న తెలంగాణలో సిరిసిల్ల ప్రాంతం ఎంత అభివృద్ధి చెందిందో ఇక్కడి ప్రజలు గుర్తించారని అందుకే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్సీ ఎలగందుల రమణ అన్నారు. సిరిసిల్ల తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ 2014 ముందు సిరిసిల్ల రూప్ రేఖలు ఎలా ఉండెను ప్రజలు ఒక్కసారి గుర్తుంచుకోవాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కేటీఆర్ తన సొంత ఆలోచనతో సిరిసిల్ల పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాడని అన్నారు. సిరిసిల్ల ప్రాంతం ఇంత అభివృద్ధి చెందింది కాబట్టి కేంద్ర ప్రభుత్వం అనేక అవార్డులను ప్రకటించిందని గుర్తు చేశారు. అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, రెండేళ్లు గడిచిన ఇప్పటివరకు ఒక్క అభివృద్ధి పనికి నోచుకోలేదని అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు తప్ప కొత్త పథకాలు ఏవి ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలో అత్యధిక మున్సిపాలిటీల ను బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని అన్నారు. 10 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అధికార దాహంతో పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారని వీరందరికీ రానున్న రోజుల్లో ప్రజలే గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొండూరి రవీందర్ రావు,తుల ఉమ, చీటీ నర్సింగ రావు,తోట ఆగయ్య,జిందం చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్టులో ఎంపికైన విద్యార్థికి బిసి సంఘం అధ్యక్షుడి సన్మానం

**సూర్య - కథలాపూర్**



మండలంలోని అంబారీ పేట ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలే శ్రీవల్లిక ను బుదవారం బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యగాండ్ల రమేష్ గౌడ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నుండి రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్టులో విద్యార్థి ఎంపిక కావడంతో సంతోషంగా ఉందని విద్యార్థులు భాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థినిని సర్పంచ్ వేముల లక్ష్మి - గంగరాజం అభినందించి బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు కరిపే సత్యనారయణ, జవ్వాజి ఆదిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ రావు విద్యార్థులు ఉన్నారు.

# రికార్డులను పరిశీలించిన ఆర్డీవో గంగయ్య

## - ప్రభుత్వ రికార్డులు ఎప్పటికప్పుడు నవీకరించాలి

**సూర్య - ఎలిగేడు**



ప్రభుత్వ రికార్డులను అధికారులు ఎప్పటికప్పుడు సరిచేసుకుని నవీకరించుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) గంగయ్య సూచించారు. బుధవారం ఎలిగేడు తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డు రూమ్‌ను పరిశీలించి పలు ప్రభుత్వ రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న మ్యూటేషన్, సక్సెషన్ దరఖాస్తులు, మీ--సేవ సర్టిఫికెట్ల ఫైళ్లను రోజు వారీగా పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సకాలంలో పరిష్కరించాలని, రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని ఆర్డీవో హెచ్చరించారు. కార్యాలయంలోని పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, మరింత సమర్థవంతంగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ యాకన్నా, డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్, కార్యాలయ సిబ్బందితో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు

**సూర్యు వీర్నపల్లి**



గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కులేరి ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ.. క్యాన్సర్ పట్ల ఆందోళన చెందకుండా అవగాహన పెంచుకొని ఎదుర్కోవాలని అన్నారు. గర్జనపల్లి గ్రామంలో ఈ మధ్య క్యాన్సర్ కేసులు ఎక్కువ అవుతున్నాయని, ప్లాస్టిక్ వాడకం తగ్గించి, మంచి ఆహార అలవాట్లు పెంచుకొని జీవించడం వల్ల క్యాన్సర్ దరి చేరదని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్యాన్సర్ నివారణ అవగాహన కోసం నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది బలరాం నాయక్, మంజుల, శ్రీనివాస్, కవిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధుల నుంచి బోరు మంజూరు ..

**సూర్య బొయినిపల్లి ..**



మండలము లోని కొదురుపాక గ్రామం రోడ్ నెంబర్ 8లో తీవ్ర నీటి కొరత ఏర్పడిందని గ్రామస్తులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లగా, వారు వెంటనే స్పందించి తమ ఎంపీ నిధుల నుంచి బోరు మంజూరు చేసి వేయించడం జరిగింది. గ్రామస్తులు అడగగానే స్పందించి బోరు వేయించడమే కాకుండా, బోరు మోటర్‌ను కూడా పంపించడం జరిగింది. బోరు మోటర్‌ను విజయవంతంగా బిగించడం జరిగింది. గ్రామ ప్రజల సమస్యలపై ఎప్పుడూ స్పందించే బండి సంజయ్ కి కొదురుపాక గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు అని కోదురుపాక గ్రామ సర్పంచ్ కత్తెరపాక మంజుల సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొదురుపాక గ్రామ సర్పంచ్ డా.కత్తెరపాక మంజుల సుధాకర్, ఉప సర్పంచ్ బాలగోని గోపాల్, వార్డు సభ్యులు అన్నాళదాసు లక్ష్మినారాయణ, నాగుల వర్మ, కత్తెరపాక సుధాకర్, పెంజర్ల బాలమల్లు, వట్టేలా తిరుపతి, కొనుకటి హరీష్, మైలారం శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మేయర్ పీఠం బీజేపీకి ఇస్తే
# వరదల్లా నిధులు తెస్తా

## - కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

## - బీజేపీ అభ్యర్థులు గుణవంతులు కాగా, కాంగ్రెస్- బీఆర్ఎస్ అభ్యర్థులు ధనవంతులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నగరంలో హాట్ కామెంట్స్ చేశారు. మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే వరదల్లా కేంద్ర నిధులు తీసుకొచ్చి కరీంనగర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేసిన సంజయ్, “బోత్ ఆర్ నాట్ సేమ్. బీజేపీ అభ్యర్థులు గుణవంతులు కాగా, కాంగ్రెస్––బీఆర్ఎస్ అభ్యర్థులు ధనవంతులు. మా వాళ్లు ప్రజల కోసం పోరాడి జైలుకు పోతే, వాళ్లు కబ్జాలు చేసి జైలుకు వెళ్లారు” అని వ్యాఖ్యానించారు.బీజేపీ గెలిస్తే పన్నులు పెంచకుండా అభివృద్ధి చేస్తామని, కాంగ్రెస్ గెలిస్తే ఇంటి పన్నులు, నల్లా ఛార్జీలు పెరుగుతాయని ఆరోపించారు. కరీంనగర్‌లో జరిగిన రోడ్లు, డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్, తాగునీటి, స్టేడియం అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతోనే జరిగాయని తెలిపారు.రాంనగర్ సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద, కమాన్ చౌరస్తాలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లలో 46, 47, 38, 56, 57 డివిజన్ల బీజేపీ అభ్యర్థులు అఖిల్ గౌడ్, గాజె రమా శివరాం, దేవసాని సరస్వతి, తాటి ప్రభావతి, కొలిపాక రమ్యశ్రీలకు మద్దతుగా ప్రచారం చేశారు.





# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నగునూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే నగునూరు గ్రామానికి చెందిన సూర రాజయ్య అనునతడు తండ్రి ఎల్లయ్యా ఎటువంటి అనుమతులు లేకుండా వాగు నుండి అక్రమంగా ఇసుకను తమ ట్రాక్టర్ నందు కరీంనగర్ వైపుగా తరలిస్తుండగా నగునూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. నిందితుల పై కేసు నమోదు చేసి అట్టి ట్రాక్టర్ ను సీజ్ చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపనైనది. నిందితుడిని తహసిల్దార్ ముందు లక్ష రూపాయల పూచీకతు పై బైండోవర్ చేయడమైనది ఎవరైనా అక్రమ ఇసుక రవాణా కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్ల దృష్ట్యా బైండోవర్

**సూర్య కరీంనగర్**

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపద్యం దృష్ట్యా స్టేషన్ పరిధిలోని రౌడీలు, సస్పెక్ట్ లు, పూర్వము నేర చరిత్ర కలిగిన వ్యక్తులను, బెల్టు షాపు నడుపుచున్న వ్యక్తులను బైండోవర్ చేస్తున్న తరుణంలో బుధవారం బొమ్మకల్ గ్రామానికి చెందిన రౌడీ షీటర్లు ఏదేల్లి సతీష్, కాల్వ సతీష్, గోస్కి శంకర్ అనువారిని, ఆరేపల్లి , తీగలగుట్టపల్లి కి గ్రామాలలో బెల్టు షాపులు నడుపుచున్న గుర్రం శ్రీనివాస్, కొత్తపల్లి సత్యనారాయణ, కొత్తపల్లి రవి లను కరీంనగర్ రూరల్ తహసిల్దార్ ముందు లక్ష రూపాయలు పూచీకతు పై బైండోవర్ చేయడమైనది అని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# బేగంపేట హజ్రత్ సయ్యద్ తాజుద్దీన్ బాబా దర్గాలో... 8న ఉర్సు ఉత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

బేగంపేటలోని ప్రసిద్ధ హజ్రత్ సయ్యద్ తాజుద్దీన్ బాబా దర్గా లో ఈ నెల 8న ఉర్సు ఉత్సవాలు భక్తుల సందడి మధ్య ఘనంగా నిర్వహించనున్నట్లు దర్గా చైర్మన్ కట్ట శ్రీనివాస్ తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం నుంచి ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు దర్గా సమీపంలోని నవాబ్ పేట లో గల ఇంటి వద్ద నుంచి గంధం (సందల్) ర్యాలీ ఊరేగింపు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ సందల్ ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాకు గంధం సమర్పించనున్నారు. ఈ



ర్యాలీతో ఉర్సు ఉత్సవాలకు ఆధ్యాత్మిక వాతావరణం మరింత ఉట్టి పడనుందని పేర్కొన్నారు. అదే రోజు సాయంత్రం 6.30 గంటలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని వర్గాల భక్తులు పాల్గొని అన్న దాన సేవలో భాగస్వాములవ్వాలని నిర్వాహకులు కోరారు. అనంతరం రాత్రి 8.00 గంటలకు కవ్వాలి ప్రోగ్రాం ప్రారంభమవుతుందని, ప్రసిద్ధ కవ్వాలి కళాకారులు పాల్గొని భక్తులను అలరించనున్నారని తెలిపారు. ఉర్సు ఉత్సవాల సందర్భంగా దర్గా పరిసరాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని చైర్మన్ కట్ట శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమాలకు సమీప గ్రామాల నుండి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందన్నారు.ఈ పవిత్ర ఉర్సు ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా ఆశీస్సులు పొందాలని దర్గా కమిటీ తరఫున కట్ట శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.




# ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**సూర్య కరీంనగర్**

జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ర్యాండమైజేషన్ విధానంలో రెండవ దశ సిబ్బంది కేటాయింపు పూర్తయింది. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎన్నికల సాధారణ పరిశీలకులు జి.జితేందర్ రెడ్డి సమక్షంలో ర్యాండమైజేషన్ పూర్తయింది.కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ ప్రక్రియ అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే మున్సిపల్ కమిషనర్, ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్షించారు. ఎన్నికలు జరిగే పట్టణాల్లో, నగరంలో బ్యాలెట్ బాక్సులు, విధులు నిర్వహించే సిబ్బంది, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. బ్యాలెట్ బాక్సులు, సిబ్బంది రవాణా ఏర్పాట్లు, పోలింగ్ స్టేషన్లో సౌకర్యాలపై సమీక్షించారు. ఆడిట్ అబ్జర్వర్ ఎం.మనోహర్ పాల్గొన్నారు.

# కోతుల సంతనోత్పత్తి తగ్గించాలి.

## - ఊర్లో కోతులే... దారిలో కోతులే.

## - ఎటు చూసినా కోతులే.. కోతులు.

## - ఇబ్బంది పడుతున్న రైతులు వాహనదారులు.



**సూర్య చిగురుమామిడి**

మండలంలోని పలు గ్రామాలలో కోతుల బెడదతో రైతులు చదువుకునే పిల్లలు వాహనదారులు నాన ఇబ్బందులు గురవుతున్నారు. రైతులు వేసుకున్న పంటలను పాడు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ముది మాణిక్యము గ్రామంలో కోతుల బెడదతో భయభ్రాంతులకు గురవుతున్నారు. ఊరిలోకి వచ్చే దారిని ఆక్రమి బయట ఆశిస్తున్న కోతులు రైతులు పంట చేనులకు వెళ్లాలన్న ప్రజలు పనుల మీద వేరే గ్రామానికి వెళ్లాలన్న గ్రామంలో కోతులతో ఇండ్లలో ఉన్న ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.కోతుల సంతానోత్పత్తి తగ్గించడానికి ప్రభుత్వము ప్రయత్నం చేయాలని ప్రజలు రైతులు కోరుచున్నాను.. రెండు సంవత్సరాలుగా చెప్పుకునే నాథుడు లేక ఇబ్బందులకు గురైనము, ఇప్పుడు అన్న గ్రామ పాలకవర్గం కోతుల నుండి ప్రజలకు ఉపశమనం. కలుగుతుందా,అన్న ప్రశ్నలు గ్రామ ప్రజల నోట వినిపిస్తున్నాయి.పాలక అధికార యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని గ్రామస్తులు అధికారు లను కోరుతున్నారు. కోతుల సంతానోత్పత్తి తగ్గించాలని కోరుతూ లేదంటే, ప్రమాదం ఉందని పలువురు ప్రజలు ఉద్యోగస్తులు పిల్లలు విద్యార్థిని విద్యార్థులు రైతులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు ఖాకీ యూనిఫాం అందచేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ–3 డివిజన్ లో పనిచేసే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు ఖాకీ యూనిఫాం అందచేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న బుధవారం ఆర్జీ–3 జిఎం సుంకర మధుసూదన్ కి వినతి పత్రం అందచేశారు. అదే విధంగా శ్రీజ సెక్యూరిటీ టెండర్ లో పాత టెండర్ ప్రకారం ప్రతి రోజు 71 మంది కార్మికులను తీసుకునేదని, ఇప్పుడు కొత్త టెండర్ లో 59 మందితో టెండర్ పిలిచారని తెలిపారు. దీనివల్ల కార్మికులు ఉపాధి రీత్యా నష్టం జరిగే పరిస్థితి ఉన్నది కాబట్టి ఈ టెండర్ లో పాత పద్ధతిలో కార్మికుల సంఖ్య ఉండే విధంగా చూడాలని జిఎం సుంకర మధుసూదన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎం.రమేష్, కే.సంజీవ్, పి.రాజమౌళి, కే.శ్రీనివాస్, విజయ్ కుమార్, జి.చంద్రశేఖర్, ఎం.వెంకటేష్, బి.సాయికుమార్, బి. రాజేష్, పి.శ్రీనివాస్, జి.సతీష్, జి.అశోక్, కె.హరీష్, ఎల్.వినోద్, వి.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనుల పై నిర్లక్ష్యం తగదు

## - ఏపీడి కొమ్మెర సత్యనారాయణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉపాధి హామీ పనుల పై నిర్లక్ష్యం తగదని పెద్దపల్లి జిల్లా ఉపాధి హామీ ఏపీడి కొమ్మెర సత్యనారాయణ అన్నారు. కమాన్ పూర్ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై, కూలీల నమోదుపై కమాన్పూర్ రామగిరి , ముత్తారం, మంథని మండలాలకు సంబంధించి క్షేత్ర సహాయకులకు, సాంకేతిక సహాయకులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరు తమ విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయకుండా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అధికారులు కోటేష్, గట్టయ్య పాల్గొన్నారు.



## పోటీ చేసే అభ్యర్థులు

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ

**సూర్య-గోదావరిఖని**

పురపాలక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పకుండా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ కోరారు. ఈ మేరకు బుధవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్ లకు జరగబోయే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తో ఇక్కడ ఎన్టీపిసి లోని కాకతీయ కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలపై ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్ బుక్ ను అభ్యర్థులకు అందజేశారు. ఇందులో పేర్కొన్న నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, సందేహాల నివృత్తి కోసం అభ్యర్థులు రిటర్నింగ్ అధికారులను, రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం లోని ఎలెక్షన్ సెల్ ను సంప్రదించవచ్చని



చెప్పారు. ప్రచారంలో ఉపయోగించే వాహనాలకు నగర పాలక సంస్థ నుండి అనుమతి పొందాలని, అనుమతి పత్రాన్ని వాహనం పై ప్రదర్శించాలని అన్నారు. ఎన్నికల వ్యయ పరిమితి రూ. 1.50 లక్షలకు మించరాదని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన రేట్ల ప్రకారం అభ్యర్థి వ్యయం లెక్క కట్టడం జరుగుతుందని తెలిపారు. గోదావరిఖని ఏసిపి మడత రమేష్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అభ్యర్థులు పోలీసులకు సహకారం అందించాలని కోరారు . మైకులు, లౌడ్ స్పీకర్ లు ఉపయోగించుకోవడానికి అనుమతి కోసం మీ సేవా కేంద్రాల్లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ర్యాలీ లపై కూడా పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, నిర్ణీత వేళల్లోనే ప్రచారం చేయాలని అన్నారు. డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. తనిఖీలు నిర్వహించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాలు కూడా గస్తీ తిరుగుతున్నాయని, ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే నగర పాలక సంస్థ కార్యాలయం కు సమాచారం ఇవ్వాలని చెప్పారు. శిక్షకులు స్వరూప్ చంద్, శ్రీనివాస్ అభ్యర్థులు అనుసరించాల్సిన ప్రవర్తన నియమావళి పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వడంలో పాటు అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఇంకా ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు పద్మజారాణి, వ్యయ పరిశీలకులు సుజాత, కృష్ణ మోహన్, రవి బాబు, నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ వేంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీహరి, టిపిఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సిఐ లు ఏ.ఇంద్రసేనారెడ్డి, ఎన్.ప్రసాదరావు పాల్గొన్నారు.

# మా గ్రామంలోని గృహాలన్నింటికీ నష్టపరిహారం ఇవ్వాలి

### - ఆర్అండ్ఆర్ సైట్ ఎక్కడ ఇస్తారు తేల్చి చెప్పండి - అధికారులను నిలదీసిన రాజాపూర్ గ్రామస్థులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి ఆర్జీ-3 యాజమాన్యం ఓసీపీ-2 విస్తరణ కొరకు తొలగిస్తున్న రాజాపూర్ గ్రామం లోని గృహాలన్నిటికి పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. బుధవారం రాజాపూర్ గ్రామంలో సింగరేణి భూ సేకరణ అధికారి మాలోత్ శ్రీరామ్ ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. గ్రామంలో నిర్మించుకున్న పాత, కొత్త ఇండ్లకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించాలని భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీ-2 విస్తరణలో భాగంగా జరుగుతున్న భూ సేకరణకు సంబంధించి తమ నివాసాలు కోల్పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



రాజాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఆదివారంపేట శివారులో 14.5 ఎకరాల భూమిని బుధవారం పేట పరిధి రాజాపూర్ లో 25.31 ఎకరాల భూమిని తీసుకుంటుండగా ఇందులో 384 మంది భూనిర్వాసితులు ఉన్నారు. జనవరి నెలలో భూసేకరణకు ప్రిలిమినరీ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ క్రమంలో ఇంటి నెంబర్లు ఉన్నవాటికి రాజాపూర్ ప్రాజెక్ట్ నెంబర్లు, ఇంటి నెంబర్లు లేని వాటికీ రాజాపూర్ టెంపర్వరీ హౌస్ నెంబర్లు కేటాయించారు. దీనిపై గ్రామస్తులు ఆగ్రహం వెళ్లబుచ్చి నిరసన వెళ్లబుచ్చారు. తమ గ్రామంలో తమ భూమిలో గృహాలు నిర్మించుకుంటే అధికారుల పెత్తనం ఎక్కువ అయిపోయిందని ఆరోపించారు. ఈ సమస్య పరిష్కరించే వరకు గృహాలు, భూములు ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ పర్శంది సుమన్, ఎస్టేటు జీఎం మొలంగూరి రామ్మోహన్, ఆర్జీ-3 ఎస్టేట్ అధికారి కనవేన ఐలయ్య, ఎంపిడివో బద్రి శైలజారాణి, సర్పంచ్ భాగ్యలక్ష్మి, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ ఆకుల శ్యామల, డిప్యూటీ తహసీల్దార్ సుదాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**- ఎంపిడిఓ, ఎంఇఓ, ఎస్సైలు.**

**సూర్య, ఇల్లంతకుంట**



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిశించాలని ఎంపిడిఓ వై. శశికళ, ఎంఇఓ సిహెచ్ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై సిరిసిల్ల అశోక్‌లు పేర్కొన్నారు. బుధవారం మండలం లోని గాలిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోపలైల నుండి ప్రపంచ స్థాయి విజేతలకొరకు సిఎం కప్ ఇల్లంతకుంట మండలస్థాయి క్రీడల పోటీలను ప్రభుత్వం నిర్వహించగా వారు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం ఈ క్రీడలను నిర్వహిస్తుందని,క్రీడలు దేహ దారుఢ్యం పెంచుతుందని, క్రీడలు ఉద్యోగాలకు బాటలు వేస్తాయన్నారు. మండలంలోని అన్నీ గ్రామాల్లోని పాఠశాలను కలిపి 11క్లస్టర్ గా ఏర్పాటు చేసి, కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో,అథ్లెటిక్స్ క్రీడలు రెండు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మండల స్థాయిలో ఎంపికైన క్లస్టర్ జట్లు ఈ నెల 7న నియోజక వర్గ స్థాయిలో క్రీడలు వుంటాయని తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు మేకల పావని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బట్టు పద్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ రావుల శ్రీకాంత్ గౌడ్, వార్డు సభ్యులు,ఉపాధ్యాయులు,పిడి,పిఇటి విద్యార్థులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాచుపల్లి జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో 3డీ ప్రింటింగ్‌పై హ్యాండ్స్- ఆన్ వర్క్‌షాప్

**సూర్య, కొడిమ్యాల**



కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి గ్రామంలో ఉన్న జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో 3డీ ప్రింటింగ్, అడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్ అంశాలపై ఒక రోజు హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌ను ఘనంగా నిర్వహించారు. జేఎన్టీయూహెచ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ (TBI) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఈఓ రాకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని 3డీ ప్రింటింగ్ ప్రాముఖ్యత, పరిశ్రమల్లో దాని వినియోగం, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో యువతకు అందుబాటులో ఉన్న భవిష్యత్ అవకాశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ వర్క్‌షాప్‌లో బీటెక్ ఎంఈ, ఈఈఈ విభాగాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రత్యక్ష ప్రాక్టికల్స్ ద్వారా 3డీ మోడళ్లను తయారు చేసి సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపర్చుకున్నారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. నర్సింహా, వైస్ ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి హ్యాండ్స్-ఆన్ శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల్లో పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని వర్క్‌షాప్‌ను విజయవంతం చేశారు.

## గాలిపల్లి ప్రధానోపాధ్యాయురాలిపై చర్యలు తీసుకువాలి

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలోని జిల్లాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుపై చర్యలు తీసుకోవాలని కేశవేణి శ్రీనివాస్ యాదవ్ బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు.అదే పాఠశాలకు చెందిన విద్యార్థిణిలను నోటికొచ్చినట్లు బూతులు తిట్టి,మరో విద్యార్థిణి చెంప పై గట్టిగ కొట్టడంతో చెంప కమిలి పోయినట్లు ఆ విద్యార్థిని విలపించిందని, ఈ విషయం పై విద్యార్థినుల తల్లిదండ్రులు, బంధువులు పాఠశాలకు వెళ్లి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, ప్రధానోపాధ్యాయులును సంబంధిత అధికారులు విచారణ చేపట్టి సస్పెండ్ చెయాలని శ్రీనివాస్ కోరారు. ప్రధానోపాధ్యాయురాలు చీటికీ మాటికీ చీదరించుకుంటూ పిల్లలను ప్రతి రోజు ఏదో విధంగా చేస్తున్నట్లు చెప్తున్నారని తెలిపారు.

## ఎల్ఓసీ మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన మారగోని విష్ణువర్ధన్‌కు రూ. 1.50 లక్షల ఎల్ఓసిని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం చేరారు. దీంతో ఈమె వైద్య ఖర్చులకు ఈ నిధులను మంజూరు చేయగా ఎల్ఓసీ మంజూరు పత్రాన్ని ఆమె బంధువులకు అందించారు.ఎల్ఓసీ మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి వారు కృతజ్ఞతలు తెలియజేసారు.

## బీరప్ప దేవాలయానికి సీసీ కెమెరాలు గేట్లు అందజేత

**సూర్య, బోయినపల్లి**



మండలం విలాసాగర్ గ్రామంలో బీరప్ప దేవాల యానికి 5000 రూపాయల విలువగల సీసీ కెమె రాను ఏనుగుల గంగయ్య, అలాగే 50 వేల రూపాయల విలువ గల గేట్లను పోలె కనకయ్య దేవాల యానికి సహకరించినందున రాజన్న సిరిసిల్ల జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య, శ్రీకృష్ణ కుర్మ యాదవ సంఘం అధ్యక్షులు పోలే మల్లయ్య కుల సంఘ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపి సన్మానించినారు.

## ఉమ్మడి జిల్లా కేసీఆర్ కప్ విలేజ్ టు విలేజ్ క్రికెట్ టోర్నమెంట్

**సూర్య, గంగాధర**



గంగాధర మండలం కేంద్రంలో ఎడ్ల అనిల్ అనూష్ ఆధ్వర్యంలో కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం కురిక్యాల, మంగపేట మ్యాచ్‌ని ప్రారంభించారు.టోర్నమెంట్‌లో మొత్తం 60 టీంలు పాల్గొంటున్నాయి. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు గంట విజయ్,కట్లశ్రీనువాస్,వివేక్, ఉప్పి,శ్రీకాంత్,విష్ణు,మనోజ్,అనిల్,వేణు క్రీడాకారులు పాల్గొన్నారు.

## పారదర్శక పాలనే మా లక్ష్యం

**సూర్య, మంథని**



మంథని మున్సిపాలిటీలో అవినీతిరహిత, పారదర్శక, సుపరిపాలన అందిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎంపికలో మైనార్టీ, మాదిగ సామాజిక వర్గాలకు ముఖ్య ప్రాధాన్యం కల్పించాలని పార్టీ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలు, భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మంథని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయనపేర్కొన్నారు.

# చదువుకో తెలంగాణ...బాగా చదవండి

### - 2.2 కోట్ల నగదు బహుమతి పొందండి

### - శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సెంటినరీకాలనీ బ్రాంచ్ మేనేజర్ ఎల్లబోయిన మహేష్

**సూర్య, సెంటినరీ కాలనీ**



శ్రమతో చదివి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి రూ.2.2 కోట్ల నగదు బహుమతి పొందండి అని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సెంటినరీ కాలనీ బ్రాంచ్ మేనేజర్ ఎల్లబోయిన మహేష్ అన్నారు. బుధవారం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో "చదువుకో తెలంగాణ" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది.. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన "మిషన్ 10వ తరగతి" కార్యక్రమం అభినందనీయమని, చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని,ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నారు. రాష్ట్రంలో మొట్ట మొదటి స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ.5 లక్షలు,రెండో స్థానానికి రూ.3 లక్షలు,ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు, 119 అసెంబ్లీ ప్రతి నియోజకవర్గ టాపర్‌కు రూ.1 లక్ష చొప్పున,అలాగే 612 మండలాలలో టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు సంస్థ యాజమాన్యం తెలిపింది..ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 2026 మార్చిలో జరిగే పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ మాధవిలత, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఉద్యోగులు జక్కుల మధుకర్, బోయిని శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో చికెన్ షాపు దగ్ధం

**సూర్య, మంథని**



మంథని మున్సిపల్ పరిధిలో షార్ట్ సర్క్యూట్ తో చికెన్ షాపు దగ్ధమైంది. స్థానిక మార్కెట్ ఏరియా లోని శివం చికెన్ సెంటర్ లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి. భయం తో దుకాణ సిబ్బంది బయటికి రాగా, అందులోని కుర్చీలు, ప్లాస్టిక్ సామాగ్రి, టీవీ ఇతర వస్తువులు పూర్తిగా దగ్ధమైనట్లు షాపు యజమాని సాయి తేజ తెలిపారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వెంటనే వారు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను పూర్తిగా అదుపు చేశారు. ఈ ఘటనలో మూడు లక్షల రూపాయల వరకు నష్టం జరిగినట్లు, తమకు జరిగిన నష్టానికి పరిహారం అందించాలని షాప్ యజమాని సాయి తేజ ప్రభుత్వాన్ని కోరారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సదానందం, చందర్, దుర్గాప్రసాద్, రమేష్‌లు పాల్గొన్నారు.

## వేసవి అదృష్ట త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

**సూర్య, వీర్లపల్లి**



వీర్లపల్లి మండలం అడవి పదిర గ్రామంలో వేసవి అదృష్ట త్రాగునీటి సమస్యల గురించి తలెత్తకుండా ఎంపీడీవో సర్పంచ్ స్వరూప నరేష్ ,ఉప సర్పంచ్ మడుపు తిరుపతిరెడ్డి,ఆధ్వర్యంలో అధికారులతో బుధవారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ తరఫున నీటి సమస్యల గురించి అధికారులకు వినతి పత్రాన్ని గ్రామ ప్రజలు సమర్పించారు. గ్రామంలో మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీ అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏఈలు గ్రామ కార్యదర్శి వాడు సభ్యులు చందాల ప్రదీప్, మాట్ల రాజు, ఎడ్ల స్వామి, బైరి ప్రపూర్ణ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామం లోని గోకుల్ నగర్‌కి చెందిన బాదం రవికిరణ్ హైదరాబాద్ లోని హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. మంగళవారం క్రిమిసం హారక మందు త్రాగడంతో హుటా హుటినా చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు.

## దేశాయిపల్లిలో ఘనంగా 'మహిళా శక్తి' భవన భూమి పూజ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో మహిళా సాధికారత దిశగా అడుగులు పడ్డాయి. గ్రామ మహిళా శక్తి సంఘాల భవన నిర్మాణానికి బుధవారం శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సమైక్య సంఘం అధ్యక్షురాలు రమ్య అధ్యక్షతన జరిగింది. గ్రామ సర్పంచ్ యాసర్ల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సందీప్, పాలకవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. మహిళా సంఘాల బలోపేతానికి ఈ భవనం ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏపిఎం సుధాకర్, సిసిలు పద్మ, తిరుపతి, తిరుపతి, శ్యామ్, సంఘం ప్రతినిధులు విఓఎ లత, గ్రామ సమైక్య సంఘం ఓబి సభ్యులు, రాయి సరిత ప్రజా ప్రతినిధులు, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు గ్రామస్తులందరూ ఈ భవన నిర్మాణ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, మహిళల అభివృద్ధికి ఇది ఒక వేదికగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధనకై స్టడీ మెటీరియల్

### - డీఎన్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి

**సూర్య, జగిత్యాల అర్బన్**



ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి మా ట్రస్ట్ అందజేస్తున్న స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని డీఎన్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ ప్రతాపరెడ్డి అన్నారు.జగిత్యాల పట్టణంలోని పిఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికలు) లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థినుల విద్యాభివృద్ధి, ఉత్తీర్ణత సాధన లక్ష్యంగా డీఎన్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, హైదరాబాద్ ఆధ్వర్యంలో డీఎన్ఆర్ – విజయపథం ఎస్సెస్సీ స్టడీ మెటీరియల్‌ను బుధవారం విద్యార్థినిలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ విలువైన విద్యా సామగ్రిని అందజేసిన డీఎన్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి కి పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజే శారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే దృఢ సంకల్పంతో ట్రస్ట్ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన సీనియర్ ఉపాధ్యాయులు జయశ్రీ, రజిత, అబ్దుల్ రజాక్, దేవయ్య, ఉమా రాణి, కమలాకర్ రెడ్డి, రాజేందర్, ఎల్ కుమార్, సత్యనారాయణ, పిడి రాధిక, మొహమ్మద్ అబ్దుల్ రజ్జాక్, పల్లె శ్రీనివాస రెడ్డి పాఠశాలలోని ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజలను వంచించిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి

### - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



ఎన్నికల సమయం లో అడ్డగోలు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు పరచక ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి కొత్తపల్లిలో కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల ముందు ఎన్నో వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెట్టిన కాంగ్రెస్ ప్రస్తుతం వాటన్నిటిని తుంగలో తొక్కిందన్నారు. రెండున్నర సంవత్సరాలలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోక కొత్త పనులు చేయక ప్రజలను మోసం చేసిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ సైనికులను గెలిపించి కాంగ్రెస్కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ఎమ్మెల్యే శాలిని రెడ్డి మున్సిపల్ ఒకటో వార్డు అభ్యర్థి గుంటి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఫ్యానుకు ఉరివేసుకొని మహిళా మృతి

**సూర్య, బోయిన్పల్లి**



బోయినపల్లి గ్రామానికి చెందిన దొంతరవేణి నర్మదా భర్త నరేష్ వయసు 28 సంవత్సరాలు కులం ముదిరాజ్ అను ఆమెకు ఐదు సంవత్సరాల క్రితం జగ్గరావుపల్లి గ్రామానికి చెందిన దొంతర వేణి నరేష్‌తో వివాహం జరిగింది. వారికి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.పెళ్లి జరిగిన ఒక సంవత్సరం తర్వాత నుండి అదనపు కట్నంగా రూ.2 లక్షలు తీసుకురావాలంటూ నిందితుడు మృతురాలిని మానసికంగా శారీరకంగా వేధించగా పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకొని తన భార్య పిల్లలను బాగా చూసుకుంటానని ఒప్పుకున్నాడు. ఈ క్రమంలో ఆరు నెలల క్రితం ఉపాధి కొరకు బయట దేశానికి వెళ్లానంటే తన మామ ఉరుమల్ల రాజయ్య ఖర్చు పెట్టి దొంతర వేణి నరేష్‌ని దుబాయ్ కి పంపినాడు. అక్కడికి వెళ్లిన తర్వాత కూడా నరేష్ తన భార్య అయిన నర్మదను డబ్బులు పంపమని ఫోన్ ద్వారా వేధింపులు కొనసాగడంతో, తీవ్ర మానసిక వేదనకు గురైన నర్మద మంగళవారం మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 3.00 గంటల మధ్య బోయినపల్లి గ్రామంలో తన తల్లిదండ్రుల ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె తండ్రి ఉరుమల్ల రాజయ్య ఫిర్యాదు మేరకు దొంతరవేణి నరేష్ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

## అనంతపల్లి అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**సూర్య, బోయినపల్లి**



మండలంలోని అనంతపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కన్నం సుదర్శన్ తెలిపారు. ఈ వైద్య శిబిరం బుధవారం ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు అనంతపల్లి గ్రామ పంచాయితీ ఆవరణలో నిర్వహిం చబడింది.ఈ ఉచిత వైద్య శిబిరంలో ఉచితంగా ఓపీ, బరువు,బీపీ, షుగర్ మరియు గుండెకి సంబంధించిన పరీక్ష ఈ సి జి వైద్య విభాగాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలోని పేద ప్రజలు, వృద్ధు లు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వాహకులు అసిస్టెంట్ ప్రొఫెసర్ కన్నం సుదర్శన్ హాజరై ప్రజలకు సేవలందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో ఈ శిబిరం విజయవంతంగా నిర్వహించబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## ఎంపివోల బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండల ఎంపివో ఇట్టవేన మౌనిక ను సుల్తానాబాద్ మండలానికి బదిలీ చేశారు. ఈ మేరకు కలెక్టర్ కోయ శ్రీహర్ష పలువురు ఎంపివోలకు తాత్కాలికంగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సుల్తానాబాద్ లో పనిచేస్తున్న ఎంపివో మోతె సమ్మిరెడ్డిని రామగిరి మండలం కు బదిలీ చేశారు. అదే విధంగా పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రేడ్-1 పంచాయతీ సెక్రటరీ జె.శరత్ బాబుకు పెద్దపల్లి ఎంపివోగా ఫుల్ అడిషనల్ ఛార్జ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

### భూ రికార్డులపై భరోసా కల్పించేలా

# లైసెన్స్ సర్వేయర్‌లు పని చేయాలి

### - కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

భూ రికార్డులపై రైతులకు, యాజమాన్యులకు భరోసా కల్పించేలా లైసెన్స్ సర్వేయర్‌లు పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బుధవారం అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి శిక్షణ పూర్తి చేసుకున్న 61 మంది సర్వేయర్లకు ధృవీకరణ లైసెన్స్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ పేద ప్రజల కష్టాలను తొలగించేందుకు రైతులకు చుట్టంగా ఉండే విధంగా అద్భుతమైన భూ భారతి చట్టం ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. భూ భారతి చట్టం నియమ నిబంధనలు కూడా 90 రోజుల్లో ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్న విధంగా భూములకు భూ దార్ ప్రవేశపెడతామని మాట ఇచ్చామని, దీని కోసం అవసరమైన మేర లైసెన్స్



సర్వేయర్ లు అందుబాటులో ఉండే విధంగా వివిధ రాష్ట్రాలలో అధ్యయనం చేసి ప్రైవేట్ సర్వేయర్ లను ప్రవేశపెట్టామని అన్నారు. లైసెన్స్ సర్వేయర్ లుగా పనిచేసేందుకు ఆసక్తిగల 10 వేల 120 మంది అభ్యర్థి నుంచి దరఖాస్తుల స్వీకరించి మొదటి విడతలో 6500 మందికి అవసరమైన శిక్షణ అందించి జెఎన్టీయూ ద్వారా నిర్వహించిన పరీక్షలు ఉత్తీర్ణత సాధించిన 3511 మందికి గతంలో లైసెన్స్ లను ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశామని అన్నారు. రెండవ విడత లో మరో 6 వేల మధ్య అభ్యర్థులకు శిక్షణ అందించి పరీక్షలు పెడితే 2 వేల మంది ఉత్తీర్ణత సాధించారని , నేడు మన పెద్దపల్లి జిల్లాలో అర్హత సంపాదించిన 61 మంది అభ్యర్థులకు లైసెన్సులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ లను మండలాల వారీగా ప్రతి అందుబాటులో ఉన్న భూమి ఆధారంగా అలాట్మెంట్ చేస్తామని అన్నారు. భూములు ఉన్న రైతులకు భరోసా కల్పించే భూ భారతి చట్టం అమలు కోసం సర్వేయర్ లకు ఆధునిక సాంకేతిక వినియోగించేందుకు రోవర్స్ సామాగ్రి ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి సోమేశ్వర్, ఆర్.డి.ఓ. గంగయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిపై అభ్యర్థులకు అవగాహన

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నియమావళిపై హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ అవ గాహన సదస్సులో హుజురాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల బరిలో 30 వార్డులకు సంబంధించిన 143 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల జనరల్ అబ్జర్వర్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) జి. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని అన్నారు. అభ్యర్థులు ఖర్చు చేసే




వాటిని ఎస్ఎస్టి, విఎస్టి బృందాలు పరిశీలిస్తాయన్నారు. పోటీ చేసే అభ్యర్థి తన వద్ద రూ. 10,000ల కన్నా ఎక్కువగా ఉంచుకొని ప్రచారములో పాల్గొనకూడదని, ఒక అభ్యర్థి యొక్క మొత్తం ఎన్నికల ఖర్చు రూ. 1,00,000 ల వరకు మాత్రమే బ్యాంకు అకౌంట్ ద్వారా మాత్రమే ఖర్చు చేయాలని అన్నారు. ఒక అభ్యర్థి యొక్క వాల్ పోస్టర్ పైన మరొక అభ్యర్థి యొక్క వాల్ పోస్టర్లు, ఫ్లెక్సీల పైన ఫ్లెక్సీలు అంటించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు మహ్మద్ జలాలోద్దీన్ అక్బర్, ముంజల శ్రీనివాస్, అసిస్టెంట్ ఎలక్షన్ అబ్జర్వర్లు ఎం. మనోహర్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్, కరీంనగర్ జిల్లా డిస్టిక్ ఆడిట్ ఆఫీసర్, సయ్యద్ ముసాబ్ అహ్మద్, అసిస్టెంట్ డిస్టిక్ ఎలక్షన్ అథారిటీ మున్సిపల్ కమిషనర్, ముసబ్ అహ్మద్, ఎక్సైజ్ శాఖ, హుజురాబాద్ ఎస్ఐ తమ్మిశెట్టి వినోద్ కుమార్, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ నాయిని అశ్వినీ గాంధీ, మాస్టర్ ట్రైనర్ తాళ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆలోచించి అభివృద్ధికి ఓటు వేయండి...

### - ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**05 సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డిని గెలిపిస్తే అల్గునూరు సమగ్ర అభివృద్ధికి పాటుపడతామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం అల్గునూరులో మున్నూరు కాపులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ జరిగే ఎన్నికల పోలింగ్ లో చేతి గుర్తుకు ఓట్లేసి కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డిని గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో గోపు మల్లారెడ్డిని ఆశీర్వదిస్తే అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామన్నారు. ఇప్పటికే అల్గునూరులో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, ఇంకా చేపటాల్సిన వాటిని త్వరలో ప్రారంభిస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కుల సంఘాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతున్నదని చెప్పారు. అల్గునూరు అన్నా. అల్గునూరు గ్రామంపైన, ముఖ్యంగా అల్గునూరు ప్రజలపైన తనకు ప్రత్యేక అభిమానమని, కష్టకాలంలో తనకు వెన్నంటి ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేసి మరోమారు అభిమానాన్ని చాటుకున్నారు. తన మాదిరిగా స్థానికుడైన గోపు మల్లారెడ్డిని కూడా ఆదరించి అక్కున చేర్చుకోవాలని ఆయన కోరారు. గ్రామాభివృద్ధి విషయంలో ఎవరూ ఎలాంటి అనుమానాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, ఎవరి అంచనాలకు అందని విధంగా అల్గునూరును అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామన్నారు. అన్ని కుల సంఘాలను అభివృద్ధి పర్చాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం పని చేస్తున్నదని కవ్వంపల్లి చెప్పారు. కుల సంఘాలకు ప్రభుత్వ స్థలాలు ఇవ్వడమే కాకుండా వాటి నిర్మాణాలకు నిధులు కూడా మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు చెప్పే మాటలను నమ్మవద్దని, అన్నివర్గాల అభివృద్ధికి పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీనే ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సల్ల రవీందర్, పార్టీ నాయకులు కంది లక్ష్మినారాయణ రెడ్డి, చిందం కిష్టయ్య, కంది అశోక్ రెడ్డి, దాసం నాగేందర్, జాప రాఘవ రెడ్డి, జేవీ మల్లారెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, సింగం శ్రీనివాస్, ప్రశాంత్ గౌడ్, ఎం.స్వాతి శ్రీకాంత్ గౌడ్, అట్ల అనిల్ కుమార్ ముదిరాజ్, తొర్తి అరవింద్ తోపాటు మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉజ్వల భవిష్యత్తుకు పునాది ఉత్తమ జీవనశైలి

**సూర్య పెగడపల్లి**




ప్రతి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు గట్టి పునాదిగా మనం ఆచరించే సమోన్నత జీవనశైలి ఉపయోగపడుతుందని ప్రముఖ రచయిత, కాలమిస్టు, విశ్రాంత ప్రిన్సిపల్, వ్యక్తిత్వ వికాస నిపుణులులయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ప్రాంగణంలో బుధవారం పీఎం శ్రీ స్కూల్స్ ఎక్స్పర్ట్ టాక్, కెరీర్ గైడెన్స్ లో భాగంగా డాక్టర్ బి మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పిల్లలు విద్యను నమ్ముకొని పేదరికాన్ని జయించి దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. మనం పరిశీలిస్తున్న ప్రతి అంశం పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. తను రచించిన పుస్తకాలను లైబ్రరీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యా య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికే అవమానం

### - ఎంపిడిఓ కార్యాలయం ఎదుట సర్పంచుల నిరసన

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు గ్రామాల్లో నెలకొన్న తక్షణ సమస్యలను ఎంపిడిఓ స్నిగ్ధ దృష్టికి తీసుకెళ్లేందుకు మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లగా, ఎంపిడిఓ తన ఛాంబర్ లోకి అనుమతి ఇవ్వకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల లోపాలు, ప్రజల ఇబ్బందులపై చర్చించేందుకు వచ్చిన ప్రజాప్రతినిధులను కలవకుండా నిరాకరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని సర్పంచులు మండిపడ్డారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వకుండా వ్యవహరించడం దురదృష్టకరమని వారు విమర్శించారు. ఈ క్రమంలో ఎంపిడిఓ తీరును నిరసిస్తూ సర్పంచులు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. వెంటనే గ్రామాల్లో సమస్యలపై స్పందించి, గ్రామాల అభివృద్ధికి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఇక్కడ సర్పంచులు పన్నాల లక్ష్మారెడ్డి ,షేక్ యాస్మిన్ పాషా,కొల స్వాతి,జిన్నా అనూష,మల్యాల స్వామి,భూక్య మంజుల,తిరుపతి, వంకాయల గౌతమి ఉన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి కెసిఆర్ కేటీఆర్ లకు బహుమతిగా ఇద్దాం

### - ఎమ్మెల్సీ రమణ

**సూర్య సిరిసిల్ల టౌన్**




సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 30 వార్డులో ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని ఎమ్మెల్సీ రమణ ప్రారంభించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 30వ వార్డు షాదీఖానా వద్ద బిఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని ఎమ్మెల్సీ రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు ఉరిసిల్లగా ఉండే సిరిసిల్లను కేటీఆర్ వచ్చిన తర్వాత సిరుల కిల్లాగా మార్చారని అన్నారు. సిరిసిల్లాను చూసి మిగతా నియోజకవర్గాలు ఆశ్చర్యపోయాయని ఇంత అభివృద్ధి ఎలా సాధ్యమైందని వాళ్లే చర్చించుకుంటున్నారని అన్నారు. కేటీఆర్ ఒక విజన్ ఉన్న నాయకుడని ప్రపంచ దేశాలు ఆయన వైపు చూస్తున్నాయని అన్నారు. అలాంటి నాయకుడు ఇక్కడ ఎమ్మెల్యేగా ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి కేటీఆర్ కేసీఆర్ లకు కానుకగా అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ్ తుల ఉమా, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, టేస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు, రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగరావు, గూడూరి ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, 30 వ వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి మంచి రేణుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.